ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
కొత్తమార్పులు గమనించారా?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువవలసిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
విడువకుండా ప్రతివారము చదవండి.

ఆంధ్రపత్రిక

Regd No. M 1118 — FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO — సంపుటం 50 : సంచిక 98

మంగళవారం 9-7-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

మీరు తప్పక చదివండి :

రష్యాతో అమీ తుమీ తేల్చుకోడానికే చైనా నిర్ణయం

ఉభయపక్షాల పట్టుదలలు; మొత్తం 27 అంశాలపైమాస్కోతో పెకింగ్ పేచీ

మంతనాలు విఫలమైతే ప్రపంచానికి ఏప్పడ్డాల ప్రమాదంపై అభిజ్ఞవర్గాల ఊహాగానం

లండన్, జూలై 8 :

మాస్కోలో చైనా రష్యాలమధ్య సిద్ధాంత వివాదాన్ని గూర్చి జరుగుతున్న మంతనాలలో ఒకరికి ఒకరు ఎవ్వరూ తగ్గిరావడంలేదని, తగ్గివచ్చే ఆలోచనలో గూడా లేరని, ఆకారణంచేత ఈ మంతనాలు సఫలం కాగల అవకాశం ఎక్కడా కన్పించడంలేదని మాస్కో నుంచి వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అయితే ఈ మంతనాలు గనుక విఫలమైతే, అందువల్ల మంచేగాని చెడు కల్గదన్న అభిప్రాయాలను పాశ్చాత్యరాజ్యాల రాజకీయ పరిశీలకులు ఖండిస్తున్నారు. చైనా రష్యాలకు బాగా బెడిసి పోయే పక్షంలో అప్పుడు శ్రీ మావ్ సేటుంగ్ మాటలతో సరిపెట్టక చేతల లోనికి దిగవలసి వస్తుందని, అది ప్రమాదకరంగా పరిణమించ వచ్చునని గూడా వీరు అంటున్నారు.

27 అంశాలపై అభిప్రాయ భేదాలు

ఇప్పుడు రష్యా చైనాల మధ్య నడుస్తున్న ఈ తగాదాలో శ్రీ కృష్చేవ్‌కు, తమకు 27 అంశాలపై అభిప్రాయ భేదాలు వున్నట్లు చైనా పేర్కొన్నట్లు లండన్ "సండే టెలిగ్రాఫ్" పత్రిక మాస్కో విలేఖరి వ్రాస్తున్నాడు. అయితే ఈ 27 అంశాలు గూడా పడపోస్తే, ఒకే అంశంగా తేలుతున్నాయని, అది శాంతియుత సహజీవనం ద్వారా విప్లవాన్ని సాధించడమా? లేక బలవంతపు పద్ధతులలో విప్లవాన్ని విస్తరింపజేయడమా? అన్న సమస్యకు సంబంధించిందని గూడా ఈ విలేఖరి తన పత్రికకు వ్రాశాడు. ఇది గాక, ఈ రెండు దేశాల మధ్య చెలరేగుతున్న చిల్లర తగాదాలు ఇవి: (1) యుగోస్లావియాను కమ్యూనిస్టు రాజ్యమండలంలో తిరిగి చేర్చుకోవచ్చునా? రాదా? (2) లావోస్‌లో శాంతియుతమైన చర్చల ద్వారా శాంతిని నెలకొల్పాలా? అక్కర్లేదా?

(3(క్యూబానుంచి ఆయుధాలనుఉపసంహరించడంలో రష్యా చేసిన పని, నవ్యమైనదా కాదా?

ఇందులో ముఖ్యమైన శాంతియుత సహజీవన సూత్రాన్ని రష్యా వదులుకొనే ఎత్తే ఎక్కడా కన్పించడంలేదు. ప్రావ్దా వ్రాత అవల్ల ఈ నిషయం స్పష్టపడుతున్నది. చైనావారితో మంతనాలు సాగుతున్న సందర్భంలోనే ఉత్తర కొరియా ఒప్పందం ఒకటి మాస్కోకు వచ్చింది. ఆ బృందాన్నిగూర్చి వ్రాసినంతటి మర్యాదగా గూడా వ్రాస్తే చైనా బృందాన్ని గూర్చి వ్రాయలేదు.

ఇట్లా ఈ తగాదా రోజు రోజుకు రోడ్డున పడుతున్నది. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో శ్రీ కృష్చేవ్ దృక్పథాన్ని ఏకాకంగా నన్నా విజితం చెయ్యాలని చైనా పెట్టుకున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఆ యా దేశాలలోని కమ్యూనిస్టుల సామ్రాజ్యాలని సంపాయించే ఉద్దేశంతో చైనా తెలిగి కృష్చేవ్‌పైన పెద్ద ఎత్తు ప్రచారాన్ని ప్రారంభించింది. రష్యాకు గూడా రేడియో ప్రసారాలకు అధికం చేసింది.

పార్టీలో కృష్చేవ్ బలం

అయితే రష్యన్ కమ్యూనిస్టు పార్టీలో కృష్చేవ్ బలం విరుపులేనిదిగా వున్నదని "అబ్జర్వర్" పత్రిక మాస్కో విలేఖరి వ్రాస్తున్నాడు. ఆయనమీద, చైనా వ్యక్తి గతమైన దండయాత్రకు దిగినందున, పార్టీలోఆయన బలం మరీ అధికమైనట్లు భావించబడుతున్నది.

అయితే అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో మాత్రం ఆయన బలం దేశంలో ఉన్నంత పటిష్టంగాలేదు. ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ మహాసభను కోరుతున్న చైనాకు ఇది పిలుగావుంది. ఆ సభ జరిగితే, అందులో శ్రీ కృష్చేవ్‌తో అమీ, తుమీ ఇటో తేల్చుకొని, కమ్యూనిస్టు ఉద్యమాన్ని రెండుగా చైనా—రష్యా వర్గాలుగా చీల్చివేయవచ్చునని చైనా అమలుకానికి సిద్ధంగా ఉనుట్లు ఎకటించింది.

ఆహారపదార్థాలను వృధాచేయకండి అవి కూడా యుద్ధానికి అస్త్రాలే

ఇద్దరు భారతీయుల మృతి

జార్జిటౌన్ (బ్రిటిష్ గయానా) జులై 8 ఇక్కడికి 80 మైళ్లలోవున్న లోతట్టులో భారతీయులకూ, నీగ్రోలకూ [illegible] ఇద్దరు భారతీయులు మృతి చెందినట్లు తెలిసింది.

సంకియాంగ్‌లో రష్యన్‌ల ప్రవేశంపై నిషేధం

చైనా-రష్యా తగాదాలో కొత్త అంకం

లే, జులై 8 : సింకియాంగ్ వ్యవహారాలపై రష్యా-చైనా తగాదా మంచి రసపట్టులో పడుతున్నది. ఇప్పుడు తమ ఆసింకియాంగ్ ప్రాంతంలోనికి రష్యన్ ఎవరూ ప్రవేశించరాదని చైనా శాసించినట్లు ఇక్కడికి చేరుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సింకియాంగ్ రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులలో రష్యన్ సాంకేతికులు పని చేస్తున్నారు. వారే అక్కడి జనాభాను రెచ్చగొట్టి తమకు ఎదురు త్రిప్పుతున్నట్లు చైనా భావిస్తున్నది.

ఈ రాష్ట్రంలోని గోచీ ఏరియాలో తమ ప్రదేశం అణ్వస్త్ర పరీక్షకు చైనావారు కృషిచేస్తున్నారు. తమ రాష్ట్రాన్ని ఇట్లా అణ్వస్త్ర భూమిగాపితం చేయడం అక్కడి ముస్లింలకు ఇష్టంలేక పోయిందని, అందువల్ల ఆ పరీక్షా ప్రయత్నాలకు వారు అడ్డంతరం చెప్పారని, అందువల్ల వారిని చైనా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా నొక్కివేసిందని గూడా తెలియవస్తున్నది.

అంతేగాక, తాష్కంట్ రేడియో వార్తలను, ప్రసారాలకు సింకియాంగ్ రాష్ట్రంలో ఎవ్వరూ వినరాదని గూడా చైనా నిషేధించింది. సోవియట్ మధ్య ఆసియా రిపబ్లిక్‌లకు; సింకియాంగ్‌కు మధ్యవున్న అనాదిసిద్ధమైన సాంస్కృతిక సంబంధాలను గురించి ఈ ప్రసారాలు కొనసాగుతున్నందువల్ల, చైనాకు అట్టి ప్రసారాలు రుచించనందువల్ల ఈ నిషేధం విధింపబడినట్లు తెలియవస్తున్నది.

సింకియాంగ్ రాష్ట్రాన్ని ఆనుకొనివున్న రష్యన్ రాష్ట్రాలలో భూభాగాలను చైనా తనవిగా ప్రచారం చేస్తున్నది. అంతేగాక, ఆ ప్రాంతాలు తనకు చెందాలంటున్నది. చైనా ఈ గొంతెమ్మ కోర్కెల మూలంగా గూడా రష్యా చైనా తగాదా తీవ్రతరం అవుతున్నట్లు తెలియవస్తున్నది.

ఇరాన్ చక్రవర్తి, మహారాణి ఫారా కాస్పియన్ సముద్రతీరాన విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రభుత్వ వ్యవహారాలు-గొడవలనుంచి కొన్నాళ్ళయినా తప్పుకుని తిరగడం వారికి సరదా. చక్రవర్తికి కాలి చోళ్ళయినా లేవు ! —యు. పి. ఐ.]

కృష్చేవ్-స్పాక్ సంభాషణలు

"నాటో", "వార్సా" రాజ్యాల సంబంధాలపై

మాస్కో, జులై 8: సోవియట్ ప్రధాని కృష్చేవ్‌తో ప్రాక్పశ్చిమరాజ్యాల సంబంధాలపై చర్చించే నిమిత్తం బెల్జియం విదేశాంగమంత్రి, ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ (నాటో) మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పాల్ హెన్రీ స్పాక్ నిన్నటి నిన్న ఇక్కడకు వచ్చారు.

శ్రీ కృష్చేవ్ ప్రస్తుతం క్రీమ్‌లో వున్నారు. అక్కడే నేడు ఉభయులకు చర్చలు ప్రారంభం కాబోతున్నవి.

బెర్లిన్ సమస్యపైన, "నాటో", "వార్సా ఒడంబడిక" రాజ్యాలమధ్య సంబంధాలపైన వారుభయుల చర్చించవచ్చు.

పాక్ పార్లమెంటు సభ్యుని అరెస్టు

రావల్పిండి, జులై 7: పాకిస్తాన్ పార్లమెంటులో బెలూచిస్తాన్ సభ్యుడైన ఖైర్ బక్ష్ మర్రీని నిన్న సాయంత్రం క్వెట్టాలో అరెస్టుచేశారు. ఆ చుట్టుప్రక్కల గ్రామస్థులను దౌర్జన్యచర్యకు పురికొల్పినట్లు ఆయనపై ఆరోపించారు.

అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ జీవితపర్యంతం అధ్యక్షుడుగా వుండాలనికోరే మహాజరుపై సంతకాల సేకరణ జోరుగా జరుగుతున్నట్లు ఈ సేకరణ ఉద్యమ నిర్వాహకులో ఒకరు తెల్పారు. ఇంజవరకూ 50 వేల సంతకాలు జరిగాయట. ఈ యన శ్రీ ఆయూబ్‌ఖాన్ సభ్యుడైన ముస్లింలీగుపార్టీకి చెందినవారు.

బ్రిటన్ రోడ్డుప్రమాదాలలో 529 మంది మృతులు

లండన్, జూలై 7 : ఏప్రిల్‌లో బ్రిటన్‌లో రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య 529 క్రిందటేడు ఏప్రిల్‌లో సంభవించిన రోడ్డు ప్రమాదాలసంఖ్య కన్నా ఇది 57 ఎక్కువ. ఈ వివరాలను రవాణా మంత్రిత్వశాఖ ప్రకటించింది.

200 మె॥ వాట్ల అణువిద్యుత్ కేంద్రం: జులైలోగా కెనడాతో ఒప్పందం

3½ కోట్లడాలర్లఅప్పు:4ఏళ్లలోనిర్మాణంపూర్తి

న్యూఢిల్లీ, జులై 8 : రాణాప్రతాప్ సాగర్ వద్ద 200 మె. వా. అణువిద్యుచ్ఛక్తి కేంద్రానికి తగు రక్షణలు కల్పించే నిషయమై కెనడా-భారతదేశాల మధ్య విడిగా ఒకవప్పందం జులై ఆఖరులోగా కుదరగలదని ప్రస్తుత సూచనలబట్టి తెలుస్తున్నది.

కేంద్రం నిర్మాణానికి కెనడా అప్పుడే లాంచనంగా ఆమోదం తెలుపుతారు.

కేంద్రాన్ని తనఖీచేసేందుకు కెనెడియన్ అధికారులకు భారతు అనుమతి నివ్వగలదు. ఆ పిదప అంతర్జాతీయ అణుశక్తి సంస్థ మిగతా పనికి బాధ్యత వహిస్తుంది. ఇన్నాళ్ళూ ఈ రక్షణల గురించే రెండు దేశాల మధ్య ఒప్పందం కుదరకుండా లగిపోయింది. పైగా అమెరికా సహాయంతో ఏర్పాటయిన తారాపూరు కేంద్రానికీ, దీనికీ వారా లేదా లున్నందున సమస్య కొన్ని చిక్కులు సృష్టించింది.

కెనెడా నిర్మించే కేంద్రం సహజమయిన యురేనియం—భారజలంతో కలిసినది వాడుతుంది. తారాపూరు వాడకంచేసే యురేనియం వేరుగా వుంటుంది. అందువల్ల కెనడాతో చేసుకునే వప్పందం రూపం భిన్నంగా ఉంటుంది. శ్రీ భాభా హడావిడిగా అటూ వెళ్ళి వప్పందం కుదరడానికి వీలుగా అవరోధాలను తొలగించారు.

న్యూఢిల్లీ, అటూల మధ్య ఆర్థిక విషయాలపై వప్పందం తాలూకు వివరాలు రూపొందించబడినవి. అవి కూడా ప్రకటిస్తారు. కెనడా 3 కోట్ల డాలర్లు ఇస్తుంది. 10, 12 ఏండ్లలో తీరివేయాలి. నాలుగేండ్లలో డబ్బు పూర్తిగా ముట్టుతుంది. అప్పటికి నిర్మాణం పూర్తవుతుంది.

కెనెడియన్ జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఈ కేంద్రాన్ని నిర్మిస్తుంది. కెనడాలో డగ్లస్ పాయింట్ విద్యుత్కేంద్రాన్ని ఈ కంపెనీయే నిర్మించింది. ఇంజనీర్ల జట్టు ఒకటి ముందుగా ఈ దేశం వచ్చి నమూనాలు తయారు చేస్తుంది. కావలసిన భారజలాన్ని కెనడాయే సమకూరు చేయగలదని భావిస్తున్నారు.

హైద్రాబాదుకు కొత్త కమిషనర్

14న అజీత్‌సింగ్ పదవీ స్వీకారం

('ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 8 : జులై 14న శ్రీ అజీత్‌సింగ్ హైద్రాబాద్ కార్పొరేషన్ కమిషనర్‌గా పదవిని స్వీకారించగలరని రూఢిగా తెలుస్తున్నది.

ప్రస్తుతం ఈ పదవిలో తాత్కాలికంగా శ్రీ ధర్మరాజ్ పథుర్ పని చేస్తున్నారు. ఆయన జలోజన శ్రీ సింగ్‌కు అప్పదవిని అప్పగిస్తారు.

జులై 29న కార్పొరేషన్ స్థాయిసంఘం సమావేశం జరుగుతుంది. అప్పుడు ఈ సంఘం తాలూకు 8 మంది సభ్యుల ఎన్నిక జరుగుతుంది.

రామగుండం వద్ద థర్మల్ కేంద్రాలు

జపాన్ ఇంజనీర్ల బృందం రాక

హైద్రాబాదు, జులై 8 : రామగుండంలో థర్మల్ కేంద్రాల స్థాపనను గురించిన పరిశీలనకు జపాన్ నుంచి ఆర్గురు ఇంజనీర్లు నిన్న హైద్రాబాదుకు చేరుకున్నారు.

శ్రీయుతులు యసునోరియ మసూతా, నై. సదామోలు ఈ ఇంజనీర్ల బృందానికి నాయకత్వం వహిస్తున్నారు.

జపాను సహకారంతో శ్రీ జయంతి థర్మలేజ రామగుండంలోని 66 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల మూడు థర్మల్ కేంద్రాలను నిర్మించాలనుకుంటున్నారు. ఆ సందర్భంలోనే ఈ ఇంజనీర్ల బృందం హైద్రాబాదుకు వచ్చింది.

రాజధానికి రాగానే ఈ బృందంవారు రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావుతో ఈ థర్మల్ కేంద్రాల తాలూకు ప్రాథమిక వ్యవహారాలను గురించి చర్చించారు. చీఫ్ ఇంజనీర్‌తోను, విద్యుచ్ఛక్తి బోర్డు తాలూకు ఇంజనీర్లతోను గూడా నీరు మంతనాలు సాగించారు.

ఇప్పుడు నీరు రామగుండం ప్రాంతానికి బయలుదేరివెళ్ళారు. అక్కడ ఒక వారం రోజులు పరిశీలన జరిపి, ఆ థర్మల్ కేంద్రాల నిర్మాణాన్ని గురించిన నివేదికలను తయారు చేస్తారు.

ప్రవీణులు వున్నప్పుడే పరిశ్రమల అభివృద్ధి

మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్ ఉద్బోధ: రామచంద్రపురం శిక్షణకేంద్రం ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, జూలై 8 :

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ ఇవ్వాళ్ళ మధ్యాహ్నము రామచంద్రపురములో భారీ విద్యుత్ పరికరాలసంస్థ ప్రాంగణంలో సాంకేతిక సంబంధ శిక్షణాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ, సాంకేతిక ప్రవీణులు తగినంతమంది లేని ప్రాంతము వెనుకబడిన ప్రాంతంగా పరిగణింపబడుతున్నదని, సాంకేతిక ప్రవీణులు తగినంతమంది వున్నప్పుడే పారిశ్రామికాభివృద్ధి సాధ్యమౌతుందని తెలియజేశారు.

'కేంద్ర భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం భారీశ్రమల నిర్వహణలో రాజకీయాలు వినర్జించాలని, వర్గ తగాదాలను నిమ్మరించాలని హితవు ఇచ్చారు. పరిశ్రమలను వ్యాపార పరిధిలో నిర్వహించగల్గి, ప్రభుత్వ నిలంబన విధానాలను వదిలితే తప్ప పారిశ్రామిక వికాసము కల్గదని హెచ్చరించారు. ఆంధ్రదేశములో పరిశ్రమల అభివృద్ధికి ఇది నాంది మాత్రమేనని, త్వరలో ఆంధ్రదేశము పారిశ్రామిక వికాసమండలములో చేరగలదని ఆశిస్తున్నామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి భారతీయుక్తతకు దక్షిణాది రాష్ట్రాలు స్నేహము అగత్యమని తాము కామరాజనాడార్లేగాక, ఆంధ్ర తమిళ ప్రాంతాల ప్రజలు, దక్షిణరాష్ట్రాల ప్రజలు ఏకోదరులవలె మెలగవలెనన్నారు.

తిరుచిలో ఉత్పత్తికయ్యే యంత్రాలు కొత్తగూడెమునకు ఎల్లావస్తాయో, అల్లాగే ఇక్కడ ఉత్పత్తిఅయ్యేవి భారతదేశమంతటికి వెళ్లగలవని, భారతదేశమంతా ఒకటేననే భావమే కలగాలని అన్నారు.

భారీ విద్యుత్పరికరాల సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. బి. మధుర్ 1965 సెప్టెంబరు మధ్యకు ఈ సంస్థలో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని, ముఖ్యమంత్రి జన్మదినోత్సవానాడు ఇక్కడి సాంకేతిక శిక్షణ కేంద్రము ప్రారంభం కావడము సంతోషప్రదమని అన్నారు.

శ్రీ కె. బి. మధుర్ సంస్థ చరిత్ర తన వివరిస్తూ 'జెక్' ప్రవీణుల సహకారముతో నిర్మాణము అవుతున్న ఈ సంస్థ త్వరలో పని ప్రారంభించగలదని, విద్యుదుత్పత్తి యంత్రాలను 1000 మెగావాట్ల శక్తిగల వాటిని తయారుచేస్తుందని, ఆదిలో 60 మెగావాట్ల శక్తిగల యంత్రాలను ఉత్పత్తి చేయగలుగుతామని అన్నారని, కేంద్ర జల విద్యుత్ మండలి నలభోపై మార్పు జరిగిందని చెప్పారు. ఏటా 800 మెగావాట్ల యంత్రాలను, అనగా ప్రస్తుతము భారతదేశములో ఉత్పత్తిలో ఎనిమిదోవంతుకు ఉత్పత్తి చేయ నిశ్చయించబడినదని అన్నారు.

భోపాల్‌లో శిక్షణపొందిన కొందరు ఇంజనీర్లు త్వరలో చెకోస్లోవేకియాకువెళ్ల సిద్ధముగా వున్నారని, మరికొద్దిమంది కొత్తగా నియమింపబడుతున్నారని తెలిపారు.

తిరుచిరాపల్లి కేంద్రానికి అవసరమైన సిబ్బందికికూడా ఇక్కడ శిక్షణ ఇవ్వబడుతుందని, ఇక్కడ ఉత్పత్తిఅయిన మొదటి యంత్రము హరిద్వార్‌లో ఉపయోగించడానికి తీసుకు వెడతారని చెప్పారు.

టిబెటన్ పిల్లలకు చైనా పేర్లు

లే, జూలై 8: టిబెట్‌లో కొత్తగా పుట్టిన పిల్లలకు సంప్రదాయ సిద్ధమైన టిబెటన్ నామధేయాలు వుంచరాదని, చైనీయ నామధేయాలు వుంచాలని టిబెట్టులోని పెకింగ్ అధికారులు ఉత్తర్వు చేశారు.

ఇతోపూర్వమే ఇళ్లల్లో గూడా మతంపై నిషేధం విధించబడింది. ఇప్పుడు ఈ ఉత్తర్వు జారీచేయబడింది. ఇట్లా టిబెట్టు సంస్కృతిగొంతు నులుమడానికి చైనా ప్రయత్నిస్తున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు, ఇతర దేశాలలో నివశిస్తున్న టిబెటన్‌లు ఈ విషయమై సమితిలో పిర్యాదు లేవదీయగలరని భావించబడుతున్నది.

THE INSTITUTE OF ENGG.,
(ESTD : 1959)
TIRUPATI
1. A. M. I. E. (India) బి. ఇ. డిగ్రీకి సమానము.
విద్యార్హత: S.S.L.C., VIIth form, P.U.C., B.Sc., L.M.E.'s etc.,
ప్రాస్పెక్టసు రు. 1/-
2. OVERSEER COURSE : S.S.L.C.లు అర్హులు.
ప్రాస్పెక్టస్ 0-25 న. పై.
తరగతులు 15—7—'63 నుండి ప్రారంభమగును.
Admn. Office : 97, Theerthakatta St., TIRUPATI.

జ్యోతి
ఈ పంపును బిగించి-నిశ్చింతగా పదిలేయండి
జ్యోతి హారిజెంటల్ స్ప్లిట్ కేసింగ్ పంపు యొక్క విశేషగుణం అదే, అనేక విశిష్ట గుణములలో కొత్త నేర్పుతో నిర్మింపబడినది గనుక ఈ పంపు ఇతర పంపులను మించిన శక్తి సామర్థ్యాలు గలది.
సైజు: 3" x 2½" నుండి 30 x 24" వరకు కొర్యావరణ శక్తి: గంటకు 12,00,000 గ్యాలన్‌ల వరకు 160 అడుగుల ఎత్తు వరకూ తోడగలదు.

Quality is our Creed
జ్యోతి లిమిటెడ్
బరోడా-3
(బ్రాంచి: 69-సి, రాష్ట్రపతి రోడ్, పింగ్స్‌వే, సికింద్రాబాద్. (అక్కడ) ఫోన్: 74605

ENGINEERING
DEGREES & DIPLOMAS
ఈక్రింది కోర్సులలో విద్య నేర్చుకొనుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
1. A.M.I.E. (India) EXAMINATION COURSE సివిల్, మెకానికల్ మరియు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు. ఈ పరీక్ష బి.ఇ. డిగ్రీకి సమానము. ఈ కోర్సులో ప్రవేశమునకు కనీస అర్హత 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. చదివి వుండవలెను. బి. ఎస్‌సి.లకు స్వల్పవ్యవధి కోర్సు గలదు.
(a) AUTOMOBILE ENGINEERING DIPLOMA COURSE A.M.I.M.I. (London)
(b) OVERSEER AND DRAFTSMAN COURSE (ANDHRA GOVERNMENT TECH. EXAMINATION)
పై రెండు కోర్సులకు ప్రవేశమునకై కనీస అర్హతలు 10 వ స్టాండర్డు/ఎస్.ఎస్.ఎల్.సి. (కొద్ది మార్కులవలన మాత్రమే పాసు కానివారుకూడా దరఖాస్తు చేయవచ్చును). ఉద్యోగులుకు వూచీ కలదు.
(ప్రాస్పెక్టస్,దరఖాస్తు పారమునకు ప్రిన్సిపాల్, ANDHRA INSTITUTE OF TECHNOLOGY, Himayatnagar,(next to PostOffice) HYDERABAD—29. వారికి రు. 1/- ఎం.ఒ. ద్వారా పంపి, పొందవచ్చును. (ఎం. ఓ. కూపనులో మీ పేరు, అడ్రసు పెద్ద అక్షరములలో, విడివిడిగా వ్రాయండి.)
సి. జి. బిందుమాధవ రావు,
బి. ఎస్‌సి., బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా), ప్రిన్సిపాల్.
తరగతులు 15—7—63 నుండి ప్రారంభమగును.

* వర్గ ప్రకటనలు *

కావలెను

నెలకు 125 రూ॥ నుండి 220 రూ॥ జీతము గల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను, సిగ్నలర్లుగను, అసిస్టెంటు స్టేషనుమాస్టర్లుగను, PUC S. S. L. C; H. S. C; and Matric Pass or fail (boys & girls) శిక్షణ పొందుటకు కావలెను. 50 N.P., M.O, పంపిన ప్రాస్పెక్టస్‌పంపబడును. Principal.

B. T. & T. T. College, 6/17, Line, Brodipet, Guntur-2.

పుస్తకములు

హిందీ స్వబోధిని : తెలుగు తెలిసినవారు హిందీ వ్యయముగా చదువవచ్చు, వ్రాయవచ్చు, మాట్లాడవచ్చు, సులభంగా నేర్చుకొనవచ్చు. వెల రూ. 3-75. పోస్టు ఖర్చులు 0-85. ది ఫోటో ఏజన్సీ, 33, బీచ్, మద్రాస్-1

ENGINEERING EDUCATION
A.M.I.E. (India) B.E.

B.E. డిగ్రీతో సమానమైనదనని ప్రభుత్వంచే గుర్తింపబడిన A.M.I.E. (India) శిక్షణ పొందుటకు P.U.C, S.S.L.C, H.S.C లేక దానికి సమానమైన పరీక్షలందు ఉత్తీర్ణులైనవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారమునకు రు. 1/- పంపవలెను. ఎం.ఒ. కూపనులో మీ అడ్రసు వ్రాసముగా ఇంగ్లీషులో వ్రాయవలెను. వివరములకు : Correspondent, Sri Chamundeswari Engineering College, Bellary. (Registered by the Government)

టెండరు నోటీసు

రాయదుర్గపంచాయితీ, రాయదుర్గ

క్రింద కనుపరచిన పనులకుగాను సీలువేయబడిన టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచే గాని, వారిచే అధికారం పొందిన వారిచేగాని 17-7-63 తేది సాయంకాలం 4 గంటలవరకు సదరుపంచాయితీ ఆఫీసునందు తీసుకొనబడును. ఆ దినం సాయంకాలం 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరుతోపాటు ధరావతు చెల్లించిన రసీదు జతపరచి పంపుకొనవలెను. స్పెసిఫికేషన్లు యితర వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

పని పేరు	ధరావతు చెల్లించవలసినది
1) టవర్‌క్లాక్ కట్టుట	రు.16,000 రు.
గడియారముతో సహా	550
2) హరిజన చేరిలో మైలారుగుడిమండి ఎలక్ట్రికల్ కంభంవరకు రు1000 బండలు పరచుట	50
3) హరిజన చేరిలో మునిగుమ్మ గుడి నుండి చేదబావివరకు బండలు పరచుట రు. 795	40
4) గొడ్డ పీరభద్రప్ప సందుకు బండ బువరచుట రు. 1995	100

షరా:- గడియారము డిపార్టుమెంటు ద్వారా వస్తలు చేయబడును.

రాయదుర్గం, అనంతపురం జి॥ | (సం) ఎ. చెన్నారెడ్డి, ఎగ్జిక్యూటివు ఆఫీసరు,

ఎమ్మిగనూరు పంచాయితీ (కర్నూలు జిల్లా)

టెండరు నోటీసు Es No. 14/63/Dt. 3-7-63

ఈ దిగువ కనబరచిన పనులకుగాను 15-7-63 తేది సా॥ 4 గంటల వరకు టెండర్లు తీసికొనబడును. టెండరు వెంట సదరు పనికి ఎదురుగా కనబరచిన డిపాజిట్టు మొత్తమును ఆఫీసునందు చెల్లించి టెండర్లు దాఖలు చేసికొనవలయును. తదితర విషయములు ఆఫీసు పని గంటలలో తెలిసికొనవలయును.

వరుస నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు మొత్తం
(2)	మెయిన్ రోడ్డునందు దర్జి వెంకోబరావు యింటి నుండి పెద్దబావివరకు బండలతో కాలువ నిర్మించుట	రు. 3900/-	రు. 195/-
(1)	పోస్టు ఆఫీసునుండి పాలార్ వాటర్ వర్క్సు దగ్గర వున్న కాలువకు కలుపుతూ మేనవరీ డ్రెయిన్ కట్టుట	4900/-	245/-

ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా | (సం) యం. సి. శివప్ప, ప్రెసిడెంటు.

చిన్న పరిశ్రమదారులకు

ప్రభుత్వపు స్టోర్స్ కొనుగోలు కార్యక్రమములో సహాయమునకై మీ రాష్ట్రపు చిన్న పరిశ్రమల సేవా సంస్థలో మీ పేరును నమోదు చేసుకోండి.

ఈ కార్యక్రమము క్రింద చిన్న పరిశ్రమల నుండి డి. జి. ఎస్ అండ్ డి. వారు 1962-63 లో 15 కోట్ల రూపాయల వస్తువులను కొనుగోలు చేశారు; వీటి సంఖ్య క్రమంగా పెరుగుతూంది.

మీ వ్యాపార సంస్థ కూడా నమోదు చేయబడివుంటే ఈ పథకము ద్వారా లాభాన్ని పొందవచ్చును.

నమోదు చేయడములో సహాయానికి,

- చిన్న పరిశ్రమలనుండి డి. జి. ఎస్ అండ్ డి. వారు ప్రత్యేకముగా సేకరించడానికి కేటాయించబడిన వస్తువులనుగురించి,
- చిన్న తరహా పారిశ్రామిక సంస్థలు ఉత్పత్తి చేయగలిగి, మాటిమాటికి ఎక్కువ గిరాకీ కలిగిన వస్తువులనుగురించి,
- ఆ వస్తువులను గురించిన కొంతలు, వివరాలు/చిత్రాలు మొదలైన సమాచారాన్ని పొందడానికి మీకు సమీపములో వుండే ఈ క్రింది కార్యాలయాలను సంప్రదించండి :

డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్,
స్మాల్ ఇండస్ట్రీస్ సర్వీస్ ఇన్‌స్టిట్యూట్
నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్
డెవలప్‌మెంట్ కమిషనర్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్,
భారత ప్రభుత్వము, ఉద్యోగ భవన్, న్యూఢిల్లీ

వారిచే జారీ చేయబడినది

DA 33/143

టెండరు నోటీసు

ఈ దిగువ సుదీర్ఘంచిన పనులకు, వాటికి ఎదురుగా కనుపరచిన డిపాజిట్టు మొత్తమును, పంచాయతి ఆఫీసులో చెల్లించి 19-7-63 వ తారీఖు సాయంత్రం 4 గంటలలోగా, ఆఫీసు పనివేళలోపలందు కార్యనిర్వహణాధికారికానీ, లేక వారిచే నియమింపబడిన వారికి గానీ టెండరు యిచ్చుకొనవచ్చును. అటుపైన వచ్చిన టెండర్లు అంగీకరింపబడవు. ఆదేదినం సాయంత్రము 5 గంటలకు సదరు టెండర్లు తెరువబడగలవు. వివరములు ఆఫీసు పనివేళలో తెలిసికొనవచ్చును.

1. భాజీపేట బస్సుస్టాండులో స్టాసింజరు షెడ్డు నిర్మించుట
   ఎస్టిమేటు: రు. 4100.
   డిపాజిటు: రు. 205/-
2. భాజీపేట బస్సు స్టాండులో లెట్రిను నిర్మించుట.
   ఎస్టిమేటు: రు. 750
   డిపాజిటు: రు. 40/-

భాజీపేట 3-7-63 } యం. నారాయణశెట్టి, కార్యనిర్వహణాధికారి.

ఆయిల్ & నాచ్యురల్ గ్యాస్ కమిషన్

1963 జూలై 6 వతేదీ ఆంధ్రపత్రిక, 3 వ పేజీలో, నం. DA-XXIII(373)/63 తో ప్రకటించిన పై కమిషన్‌వారి ప్రకటనకు దరిమిలా యీ క్రింది ప్రకటన చేయడమైనది. షెల్టర్ రీ ప్రేడింగ్ ప్రేడ్‌నకు సంబంధించిన ఒక ఫిట్టర్ ఉద్యోగము - అభ్యర్థులు షెల్టర్ రీ ప్రేడింగునందు అయిదు సం॥ల అనుభవము పొంది వుండ వలయును. ప్రయత్నముగా షెల్టర్ రీ ప్రేడింగు యంత్రములను నడుపగలిగి వుండ వలెను. ఇతర వివరములన్నియు యథాప్రకారం వుండగలవు. DA-XXIII(382)/63

భారత ప్రభుత్వము

ఆహార వ్యవసాయమంత్రిత్వ శాఖ

సి. ఎస్. డి. హైదరాబాద్‌నందు 10-8-63 తేదీనుండి గాని లేక ప్రభుత్వముచే నిర్ణయింపబడు మరి యేదేని తేదీనుండిగాని రెండుయేండ్ల కాలము ఆహారధాన్యములు, పిండి, పంచదార, ఎరువులు, మరియు యితర పరకులున్న గోనె/ట్వయిన్ బేళ్లున్ను వర్తుబాటు చేయుటకు జేబరు/రవాణా పనులకై రీజనల్ డైరెక్టర్ (ఫుడ్), దక్షిణ రీజియన్, 123, మౌంట్ రోడ్, మద్రాసు క్లబ్ బిల్డింగ్, మద్రాసు-6 వారిచే వీయబడిన టెండర్లు 30-7-63 తేది సా॥ 4 గంటల వరకు అందుకొనబడును. ఎస్టిమేటు ఖరీదు రు. 5,52,000. (నుమూరు) టెండరుఫారము ఖరీదు రు. 15/-. ఇతర వివరములకు 13-7-63 వ తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూచి తెలిసికొనండి.

DA-XIX(166)/63.

ప్రొవ్యూమో వ్యవహారంలో మేర్లీబోన్ మేజిస్ట్రీటుకోర్టు (లండన్)లో మొత్తం 8 నేరాలమీద విచారణ జరుగుతున్న మాండిరైస్ డేవిస్ : వయస్సు 18 ఏళ్లు : వడుపువృత్తి, గర్భవిచ్ఛిత్తి మొదలైనవి ఎనిమిదిలో కొన్ని ఆరోపణలు. —యు. పి. ఐ.]

క్రీడారంగం

వింబుల్డన్ విజేత మెక్సీన్ ప్రొఫెషనల్‌గా మారరట

లండన్, జూలై 7 : ఈ సంవత్సరం వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్న అమెరికన్ "ఛక్" మెక్సీన్ ఇప్పట్లో ప్రొఫెషనల్‌గా (టెన్నిస్ జీవనోపాధిగాకల ఆటగాడు) మారబోరని తెలుస్తున్నది.

ప్రొఫెషనల్‌గా మారగలవక్షంలో 18000 స్టెర్లింగ్ పౌనుల ప్రతిపలమివ్వగలమని ప్రొఫెషనల్స్ సంఘం అధ్యక్షుడు వింబుల్డన్ మాజీ ఛాంపియన్ టాన్‌క్రాబర్ట్ ప్రతిపాదించి వున్నారు.

మెక్సీన్ ప్రస్తుతం ఎట్టి అంతిమ నిర్ణయానికి రాలేకపోతున్నారు.

ఎనిమిదేళ్ళక్రితం వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్న క్రాబర్ట్, మెక్సీన్కి ఒక సంవత్సరం కాంట్రాక్టును ప్రతిపాదించి వున్నారు.

శ్రీ మెక్సీన్ తనకు ప్రతిపాదన అందగానే వలదన్నారు. అయితే వారు నెలలు వేయాక ఏ సంగతీ తేల్చి చెప్పేస్తా నని తాత్కాలికంగా చెప్పారు.

టెక్సాస్‌లోని శాన్ ఆంటోనియా యూనివర్శిటీలో మెక్సీన్ చదువుకొంటున్నారు. వచ్చే ఆదివారిలో విజ్ఞానశాస్త్రంలో పట్టాపుచ్చుకోగలనా అశిస్తున్నారు. ఆ పిమ్మట కాని ఆకర్షకమైన ప్రతిపాదనలు గురించి ఆలోచించనని అన్నారు.

మద్రాసు ఫుట్‌బాల్ పోటీలు

మద్రాసు, జూలై 7 —

వేడిక్కడ కార్పొరేషన్ స్టేడియంలో మద్రాసు ఫుట్‌బాల్ అసోసియేషన్ షీల్డ్ ఫుట్‌బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనలులో బెంగుళూరు టీము ఎమ్. వి. జి. కి, వెల్లింగ్టన్ జట్టు ఎమ్. ఎల్. సికి జరిగిన మ్యాచి "డ్రా"గా అంతమైంది.

ఎటూ గోలుబారలేదు.

రెండు జట్లూ అమితవేగంతో ఆడినా రక్షణశ్రేణి కంచుకోటగా నిలచి గోలులు వివారించడం ఈ పోటీలో విశేషం.

ఢాకాకు రహంతుల్లా పయనం

పాకిస్తాన్ పిలచిన మొదటి భారతీయుడు

కలకత్తా, జూలై 7: 24 సంవత్సరాల వయసుకల మోహన్‌బగన్ ఫస్ట్‌క్లాస్ ఫార్వర్డ్ రహంతుల్లా ఢాకా ఫుట్‌బాల్ లీగ్ మ్యాచీలలో పాల్గొనే నిమిత్తం నేడు ఢాకాకు విమానంలో బయలుదేరి వెళ్ళారు.

పాకిస్తాన్‌లో లీగ్‌పోటీలలో పాల్గొనేందుకు అహ్వానించబడిన మొట్టమొదటి భారతీయుడు ఈయన.

దాదాపు రెండున్నర నెలలపాటు ఆయన పాకిస్తాన్‌లో వుంటారు.

కర్నూలుకు స్టేడియమ్

కర్నూలు, జూలై 4: ఆంధ్ర రాష్ట్ర రాజధానిగా వుండిన కర్నూలు పట్టణంలో క్రీడాంగణం (స్టేడియము) నిర్మించుటకు, ఈతకొలనును ఏర్పాటు చేయుటకుగాను పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ మదూరు సుబ్బారెడ్డి; జిల్లాకలెక్టరు శ్రీ ఆర్. గ్రోవర్; జిల్లా పోలీసు అధికారి శ్రీ ఎల్. జె. విక్టర్‌లతో ఆలోచించి తగు ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

స్టేడియం స్థలమునకై పరిశీలన చేస్తున్నట్లు కూడా శ్రీ రామయ్య తెల్పారు. (స్వ. వి.)

పండ్ల సరుకుల ఎగుమతికి విస్తృత అవకాశాలు

మదరాస్ రాష్ట్ర సంఘ ప్రారంభోత్సవ సభలో మంత్రి శ్రీ వెంకటరామన్ వివరణ

మదరాసు, జూలై 8 పండ్లు, సుగంధద్రవ్యాల పరిశ్రమ భారతదేశంలో అనాదిగా వస్తున్నదనీ, వీటిని విదేశాలకు ఎగుమతి చేయటానికి మంచి అవకాశాలు ఉన్నాయనీ మదరాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్, నిన్న సాయంత్రం మదరాస్ రాష్ట్ర పండ్ల సరుకుల ఉత్పత్తిదారుల సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ తెలియజేశారు.

ఈ సరుకుల తయారీలో నాణ్యాన్ని పెంచి శుద్ధాన్ని ముఖ్యంగా పాటించవలసి ఉంటుందని ఆయన నలహాయిచ్చారు. తన విదేశీ పర్యటనల సందర్భంలో భారతదేశంలో తయారుకాబడే పండ్లసరుకుల పరిశుద్ధత ప్రమాణాల విషయమై కొందరు సందేహాలు వ్యక్తంచేశారని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఆస్ట్రేలియా, మెక్సికో, లాటిన్ అమెరికా దేశాల్లాంటి ఉష్ణమండలదేశాల్లో మనవద్దకి అనేక సరుకులను కొనుగోలు ఉంటుందన్నారు.

కొత్తగా పరిశ్రమలు చేయబడిన యీ సంస్థలో 40 మంది సభ్యులున్నారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి డి. వి. వెంకటాచలం, యీ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, పండ్లసరుకుల ఉత్పత్తిదారులకు ఉద్దేశించబడిన పారిశ్రామికవాడను, నగరపరిసరాల్లో మంచిచోటు, రవాణా సదుపాయాలు లభించగల స్థలంలో వెంకట్నాపురంలో నిర్మించవలసి వచ్చినదనీ, అదేమో నగరానికి దూరంగా ఉన్నందున అల్లరివాళ్ళు చొరబడి ఉంటుందనీ ఆమె సూచించారు.

ఈ పరిశ్రమ ఉత్పత్తి చేసే సరుకులు ఉత్కృష్ట ప్రమాణంలోనే ఉంటూ ఉన్నాయనీ, వాటి నాణ్యాన్ని గురించి యింతవరకు ఎలాంటి ఫిర్యాదులువచ్చి ఉండలేదనీగూడా ఆరోగ్యశాఖ మంత్రి వెల్లడించారు.

ఇప్పుడు రష్యాకు ఎగుమతి అవుతున్న అరటి పళ్ళతోపాటు, జామ, మనవండ్లమగూడా విదేశాలకు ఎగుమతి చేయటానికి అవకాశాలున్నాయన్నారు.

మదరాస్ పండ్ల సరుకుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఆర్. ఆలపి, మంత్రులకు, తదితర అతిథులకు ఆదరంతో స్వాగతం చెబుతూ యీ సంఘం ఏ విధంగా పిర్యత్నిస్తుందో వివరించారు.

కార్యదర్శి శ్రీ టి. శ్రీనివాసులు (ఫ్రూట్స్), సంఘంయొక్క కార్యకలాపాలను సమీక్షించారు.

పండ్లను, బెవరేజీలు, జామలు, ఊరగాయలు, చట్నీలు, పండ్లు, కూరగాయల డబ్బాలు మొదలైన సరుకులుగా తయారు చేసేవారందరినీ యీ సంఘం పద్ధులుగా చేర్చుకుంటుందని ఆయన చెప్పారు.

మదరాసు నగరానికి సమీపంలో యీ పరిశ్రమకు స్థలాన్ని యిప్పించవలసినదిగా సంఘం కార్యదర్శి మంత్రిగా అభ్యర్థించారు.

శ్రీ జాన్ విక్టర్‌వారన్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

మదరాసు వార్తలు

మదరాస్ మధురై జనతా ఎక్స్‌ప్రెస్

రైల్వేఅధికారుల పరిశీలన

మధురై, జూలై 7: మదరాస్, మధురైల మధ్య జనతా ఎక్స్‌ప్రెస్ ఒక దానిని నడిపే విషయమై రైల్వేఅధికారులు పరిశీలన జరుపుతున్నారని రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి, వేంక్కడ మధురై రాష్ట్రాన్ని సమర్పించిన వినతిపత్రానికి సమాధానం యిస్తూ చెప్పడంచారు. ఇది ఎగ్మూర్‌లో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి మరుసటి ఉదయం 5 గంటలకు మధురై చేరగలదనీ, తిరుగు ప్రయాణంలో ఈ బండి మధురైనుంచి మదరాసుకు వచ్చే అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకంటె ముందు చేరుతుందనీ ఆయన చెప్పారు.

ప్రణాళికా ప్రచారం: మదరాసులో కేంద్ర బృందం

మదరాసు, జూలై 8 : పంచవర్ష ప్రణాళిక ప్రచారం నిమిత్తం, భారత ప్రభుత్వం యీ మాసాల ప్రారంభంలో నియమించిన పరిశీలక బృందం, నేడు, రేపు, రాష్ట్రానికి సమాచారప్రచారశాఖ మంత్రి శ్రీజి. భూవరాహం, తదితర ఉన్నతోద్యోగులను కలుసుకొని చర్చలు జరుపుతుంది.

జూలై 17 వరకు మదరాసులో పర్యటించి 17 వ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు బయలుదేరి వెళ్తుంది.

బడి సెలవుల తగ్గింపు: భక్తవత్సలం సూచన

మధురై, జూలై 7 : పాఠశాలలకు ఏడాది మొత్తంమీద యిచ్చే సెలవుల్లోంచి స్వల్పంగా తగ్గించటం మంచిదని తాను భావిస్తున్నట్లు మదరాస్ అర్థికశాఖ మంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడిక్కడ వ్యక్తం చేశారు.

మురికివాడల అభివృద్ధికి రెండు ప్రాజెక్టులు

మదరాసు, జూలై 7 : రు 19 లక్షలు అంచనా వేసిన మురికివాడల అభివృద్ధి పథకం క్రింద రెండు ప్రాజెక్టులను మదరాస్ గృహనిర్మాణమండలి ఆమోదించింది.

మొదటి దానికి - వల్లకు మన్యం కపాలీ ప్రాజెక్టు-రు 13 లక్షలు, టీ నగర్‌లోని రాజపిళ్లై తొట్టం ప్రాజెక్టుకు, రు 6 లక్షలు అంచనా వేశారు.

పిల్లిని రక్షించిన అగ్నిమాపక దళం

మదరాస్, జూలై 7 : మదరాస్ అగ్నిమాపకదళంవారు రాత్రి ఒకపిల్లిని బావినుంచి తీసి కాపాడారు.

మూళైపేడు ప్రాంతంలోని సారాష్ట్రి నగర్‌లో, ఒకముంటిలోని వారు, అర్ధరాత్రి సమయంలో పిల్లిచేసే 'మ్యావ్' 'మ్యావ్' ధ్వనికి లేచి చూడగా ఒకబావిలో ఆ పిల్లి కనిపించింది.

టెలిఫోన్ పిలుపునందుకున్న అగ్నిమాపక దళంవారు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లారు. దళంలోని ఒక వ్యక్తి తాటి వారోయితో బావిలోకి దిగగా, అపిల్లి అతనివద్ద ఉన్న బుట్టలోకి చేరుగున దూకేసిందట. బయటపడ్డది.

సమాజ వికాసంవంటి పాఠ్యాంశాలు

విశ్వవిద్యాలయాలు పరిశీలిస్తున్న వైనం

న్యూఢిల్లీ, జూలై 6: సర్వసామాన్య విద్యాకోర్సుల్లో సమాజవికాసం, పంచాయతీరాజ్, సహకారంవంటి పాఠ్యాంశాలనుచేర్చే విషయాన్ని దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు పరిశీలన చేస్తున్నాయి.

ముప్పారి సమాజవికాస జాతీయ సంస్థ ఏర్పాటుచేసిన పరిశీలక బృందం ఈ సూచనను చేసింది.

ప్రయోగాత్మక పద్ధతిగా 2 లేక 3 విశ్వవిద్యాలయాల్లో ముందుగా పథకం చేపట్టాలనీ, సమాజాభివృద్ధి పంచబంధించిన పరిశీలనేగాక విశ్వవిద్యాలయ శాఖలకు పెద్ద మొత్తం నిధులను యివ్వాలనీ ఈ బృందం సూచించింది.

సర్వసామాన్య విద్యాకార్యక్రమాన్ని విశ్వవిద్యాలయాలు సమాజవికాసంలో ప్రత్యేక విస్తరణ కోర్సులను నిర్వహించటానికి సాయపడాలని బృందం సభ్యులు కోరారు.

సమాజవికాస జాతీయసంస్థ సమాజవికాసంలో డిప్లొమాలు, రిసర్చ్ డిగ్రీలు ఇవ్వాలనీ జాతీయ ప్రాముఖ్యతగల కేంద్రంగా పనిచేయవచ్చునని వారు సూచించారు.

మెథడాలజీలో ఉన్నత పదువులు, పరిశోధనకు ఒక జాతీయకేంద్రాన్ని వెంటనే స్థాపించవలసిన అవసరాన్ని పరిశీలించవలసినదిగా వారు విశ్వవిద్యాలయ విరాళాల సంఘాన్ని కోరారు.

సమాజవికాస రంగంలోని కొన్నివర్గాల ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణకోర్సులను విశ్వవిద్యాలయాలు సహకారాన్ని అభ్యర్థించాలనికూడా వారు సూచించారు.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం :

ఎం.ఏ; ఓరియంటల్ టైటిల్సు పరీక్షలు

తిరుపతి, జూలై 8 : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎం. ఏ.—ఫిలాసఫీ, ఎం.ఏ.—ఉర్దూ, పరీక్షలలోను, ఓరియంటల్ టైటిల్సు పరీక్షలలోను ఈ క్రింది వెంబడ్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులయినారు:

ఎం. ఏ.

(పార్ట్-1. ప్రీవియస్)

బ్రాంచి 1-ఫిలాసఫీ

1 టు 6,

పార్టు-2-ఫైనల్

బ్రాంచి 5 (జి) ఉర్దు

మొదటి తరగతి: 236 మాత్రమే.

ఓరియంటల్ పరీక్షలు

శిరోమణి-(ప్రిలిమినరీ పరీక్షకు వచ్చిన ఇద్దరు విద్యార్థులు తప్పారు.

శిరోమణి-ఫైనల్ పరీక్షకు వచ్చిన ఒక్క విద్యార్థి తప్పాడు.

విద్వాన్ (ఎ) ప్రిలిమినరీ

మూడవ తరగతి: 19 20 41 టు 45.

విద్వాన్ (ఎ) ఫైనల్

రెండవ తరగతి: 34 81 85.

మూడవ తరగతి: 35 82 టు 84 86.

తెలుగులో మాత్రం 36 టు 39.

విద్వాన్ (బి) ప్రిలిమినరీ

రెండవ తరగతి: 23 మాత్రమే.

మూడవ తరగతి: 21 22 25 26 32 46 48 49 51 టు 53 58 59 61 65 టు 67 69 70 72 74 టు 79.

విద్వాన్ (బి) ఫైనలు

మొదటి తరగతి: 99 మాత్రమే.

రెండవ తరగతి: 92 మాత్రమే.

మూడవ తరగతి: 40 88 టు 91 93.

విద్వాన్ (డి) ప్రిలిమినరీ

మూడవ తరగతి 80 మాత్రమే.

విదేశీద్రవ్య షరతుల ఉల్లంఘన

కలకత్తా, జూలై 6 : ఇనుపరుద్దు ఎగుమతిసేయక, ఆపివుంచండి ఇనుపపరికరాలుయున్నట్లు నవి దిగుమతి చేసుకుంటున్న ఒకవంద కార్యాలయం, గోడౌన్, ఉపకార్యాలయాలు, సంస్థలాయాకు ముగ్గురు వాటాదార్లు నివాసగృహాలన్నిటి నేడు విదేశీద్రవ్య నిబంధనలను అతిక్రమిస్తున్నట్లు ఆరోపణలు లభించాయి వారి దాడివి జరిపారని తెలుస్తున్నది. వారు పెద్దఎత్తున, కాగితాలను స్వాధీనం చేసుకున్నారు

జపానుకార్లకు తేలిక పెట్రోలియం గ్యాస్

టోక్యో, జూలై 7 : జపాన్‌లో తేలికైన పెట్రోలియం వాయువుపై పడుతున్నట్టు కార్లరంగ్యా పెరుగుతున్నట్టు పెట్రోలియం ప్రెస్‌సర్వీసు వెల్లడిచేసింది.

ప్రాపేన్ ఇంధనం వాడుతున్న టాక్సీలు జపాన్ నట్టణాల్లో అనేకం కన్పిస్తున్నాయి. పెద్దట్రక్కులను నడిపే కంపెనీలు తేలిక పెట్రోలియం వాయువు వాడకానికి మారుకోవాలని ఆలోచిస్తున్నాయి.

ప్రముఖ జపానుకార్ల ఉత్పత్తిదార్లలో ఒకరైన టొయోటా మోటారుకంపెనీవారు పూర్తిగా ఈ వాయువుతోనే నడపబడే కారు ఉత్పత్తిని ప్రారంభించారు.

ఈవాయువు పెట్రోలుకన్నా చౌక. అది గాక చాలామైలు పరుగు నివ్వగలదు. (పాపెన)

ప్రధానితో కేరళ కాంగ్రెస్ అధ్యక్షుని గోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 6 : కేరళ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ పి. టి. గోవిందన్ నాయర్ నేడు ప్రధాని శ్రీ నెహ్రూతో సమావేశమయ్యారు.

కేరళ ముఖ్యమంత్రిపై అంచనాలేదనీ అరోపిస్తూ పదిహేను కొన్ని ఆరోపణలుకూర్చి దర్యాప్తు జరపాలని ఇటీవల శ్రీ నాయర్ కోరారు. అది రాష్ట్ర రాజకీయాల్లో వివాదాన్ని రెచ్చిపెట్టింది.

శ్రీ నాయర్ బుధవారంనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కలుసుకున్నారు

సువర్ణ వ్యాపారికి రు 75 లు జరిమానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7; పెళ్ళారి తూకాలు, కొంతలఘన్నెక్కరు 12-2-63వ హీరామండలంలోని వస్త్రవ్యాపారి శ్రీ పి. కృష్ణమూర్తి వద్ద అక్రమతూనాలు ఉన్నట్టు కనుగొన్నారు. వారు వాటిని స్వాధీనం చేసుకుని పట్టుం నమోదుచేసి తతఃపరం ఆ వ్యాపారిపై సంబంధమా జరిపించారు. శ్రీకాకుళంజిల్లా మునసబుకోర్టులో ప్రాసిక్యూషన్ కేసు పెట్టింది. గౌరవ మేజిస్ట్రేటు నిందితుని నేరస్థునిగా తీర్మానించి రు 75 లు జరిమానా విధించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, జూలై 10

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని ఏకాంతసేవ 6-55 మాక్రి ముఖ్యాంశాలు 7-15 వార్తాశారాంశం 7-20 అర్. జానకీదేవి 7-45 భజనయ పూజారి సితార్ 8-15 దేశభక్తి పాటలు 8-30 ఇ. భువనేశ్వరి 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 పాఠశాలంకు ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళాసమాజం 1-30 స్వర మండలవాదన్ విలయ విద్యార్థులు 1-40 హిం. వా. 2-00 హైదరాబాద్ బి వరె 2-10 ఉ. వా. 2-20 బి వరె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రా. వా. 6-20 కన్నడ శ్రోతలకు 7-15 అదాప్రదాన్ (సిండి) 7-30 బి వరె 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 మనీస్ సంధిత్ 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 (ఢిల్లీనుండి రిలే) నాటిక (ఉర్దూ) 10-15 ధనంజయ పూజారి సితార్ 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)

89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు.)

8-00 ఎ వరె 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 బి వరె 12-10 వేణువు: విలయ విద్యార్థులు 12-30 ఎ వరె 2-00 నాదావరణ నాదస్వర వి. భువనేశ్వరి 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఆర్. జానకీదేవి 8-00 ఎ వరె 9-15 భారతదేశం చైతన్యగీతం 9-30 ఎ వరె 9 45 సంగీతాస్వాదనం 10-30 ఎ వరె 10-35 ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 తిరుప్పావై 6-35 ప్రభాత వేళలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే) 6-55 మాక్రి ముఖ్యాంశాలు 7-15 వేదపఠనం 7-20 చదువరంగము 7-30 వేం శ్రీరామశర్మ 8-15 హైదరాబాద్ వరె 8-30 హైదరాబాద్‌వరె 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రీగానం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారతదేశం : చైతన్యతాంత రూపకం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఫిల్మ్ సంగీతం 1-40 హిం. వా. 2-00 నాదావరణనూపాయ ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ శ్రోతలకు 6-15 శ్రోతలకు కథలు 6-20 గ్రామస్థులకు (తమిళం) (తిరుచినాపల్లి రిలే) 7-15 శ. వా. 7-30 శ్రోతల అరంగం 7-45 నాటిక (తమిళం) (తిరుచినాపల్లి రిలే) 8-00 ఆర్. కె. వెంకటరామశాస్త్రి వయోలిన్ 8-30 ఎ వరె ప్రసారం 8-45 బి వరె 8-55 నాదస్వరసంగీతం 9-00 పద్మా సామ్యనారాయణన్ 9-30 పదం, జావళి: ఎస్. ఉష 9-45 నాదస్వరం 10-30 ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వరె 7-15 నాదస్వరం 7-30 మణిత్రితయవాదం 7-45 మెల్లిశై 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము 12-30 ఎ వరె 1-00 పదంలం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వరె 2-40 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వరె 6-20 నాదావరణ మాతృ నాదస్వర వాద్యాలు (ఆంగ్లము) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 అన్నమాచార్య కీర్తనలు నాటిక (తమిళం) 6-50 కదంబం 7-

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలు వాయిదా

రాష్ట్రకార్యవర్గం నిర్ణయం: తిరిగి 20 రోజుల తర్వాత ఎన్నికలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 8: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవస్థ ఎన్నికలు 20 రోజుల పాటు వాయిదాపడినవన్నీ, దీనికి కారణము సభ్యత్వ జాబితాల పరిశీలన పూర్తిగాక పోవడమేనన్నీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల అధికారి శ్రీ తులసీదాస్ జాధవ్ గత సాయంత్రము చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గము మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ (ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు) అధ్యక్షతన గాంధీ భవనములో సమావేశమై ఏకగ్రీవముగా ఈ నిర్ణయానికి వచ్చింది. అని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు తెలియజేశారు.

జూలై 12 న కొత్త ఎన్నికాధికారిని ఎన్నుకోవడానికి పిలిచిన సర్వసభ్య సమావేశం రద్దుచేయబడినదని శ్రీ చొక్కారావు అన్నారు.

శ్రీ తులసీదాస్ జాధవ్ నేడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యతో ఎన్నికల తేదీలగూర్చి, సభ్యత్వ జాబితాల పరిశీలన సమాప్తిచేసి జాబితాలిచ్చే కార్యక్రమాన్ని గూర్చి, వివరాలు తనకు తెలిపారు.

నిన్న ఉదయము అధ్యక్షులు లేకపోయినా సభ్యత్వ పరిశీలనసంఘము సమావేశమై, నేటికి సమావేశాన్ని వాయిదావేసినది. పరిశీలన పనిని త్వరగా సమావేశపరచి 10రోజుల్లో జాబితాలు ప్రకటించాలనీ, తరువాత అఖిలభారత కాంగ్రెస్‌కు అప్పీలుకు ముందుగా 10 రోజులు వ్యవధివుంటుందని శ్రీ తులసీదాస్ జాధవ్ చెప్పారు.

ఢిల్లీలోవున్న అఖిలభారత కాంగ్రెస్ కార్యసంఘం సభ్యులు సమావేశమై గత సెప్టెంబర్ 29 న అఖిలభారత కాంగ్రెస్‌చే నియమించబడిన శ్రీ తులసీదాస్ జాధవ్ స్థానే మరొక ఎన్నికోద్యోగిని నియమించవలసిరాలేదని తీర్మానించారని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు అఖిలభారత కాంగ్రెసు జాబు తమకు ఒక ప్రతి పంపించారని శ్రీ జాధవ్ అన్నారు. ఈ సందర్భములో పదేళ్ల తగాదాల పరిష్కారానికి కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి అంగీకరించారని గూడా అందులో తెలుపబడినది. అందువల్ల కొత్త ఎన్నికోద్యోగిని ఎన్నుకోవడానికి జూలై 12న పిలిచిన సమావేశాన్ని ఉపసంహరించుకోమని గూడా అఖిలభారత కాంగ్రెసు తెలియజేసినది.

ఆ ప్రకారమే జూలై 12 సమావేశాన్ని విరమించుకున్నామని కార్యదర్శి శ్రీ చొక్కారావు చెప్పారు.

జిల్లా ఎన్నికోద్యోగుల విషయములో రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లాల్ బహదూర్‌తో సమాలోచనలు చేస్తున్నదున ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము ఆవిషయాన్ని చర్చించలేదు.

ఆగస్టు మొదటివారములో ఎన్నికలు ప్రారంభము అవుతాయని శ్రీ జాధవ్ చెప్పారు.

జిల్లా ఎన్నికోద్యోగులు ఇద్దరు, ముగ్గురు నిన్న వచ్చారనీ, మరికొందరు నేటికి వస్తామని వ్రాశారనీ, ఇప్పుడు జరిగిన సంఘటనలవల్ల 20 రోజులు ఈ కార్యక్రమమంతా వాయిదా పడినదని శ్రీ జాధవ్ అన్నారు.

పోప్‌జాన్ స్మృతిచిహ్నం

మెస్సీనా (ఇటలీ) జూలై 7: పోప్‌జాన్ స్మృతిచిహ్నంగా ఇచటికి సమీపంలోని దిన్నా మరి శిఖరంపై సుమారు 25టన్నుల బరువుకల 150 అడుగుల పొడవు లోహపు క్రాసును నెలకొల్పుతారని నిన్నరాత్రి ప్రకటింపబడింది.

మాస్కో: రష్యా ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ క్రెమ్లిన్ భవనంలో పెరెష్కోవా-బైకోవ్‌స్కీల గౌరవార్థం జరిగిన విందులో పాల్గొన్నారు. నికితాతోపాటు ప్రపంచ మహిళా కాంగ్రెసు. శ్రీమతి నీనా క్రుశ్చేవ్, శ్రీ మైకేల్ సుస్లోవ్‌లను చూడవచ్చు. —యు. పి. ఐ.]

ధాన్యం ధరలు పెరగితే ఏంత్రోలు, రేషనింగ్

వ్యాపారస్థులపై పాటిల్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 7:

వ్యాపారస్థులు ఆహారధాన్యాల స్టాకును అదుపులో ఉంచటానికి తక్షణం గట్టిచర్యలు తీసుకుంటేతప్ప, ప్రభుత్వం విధిగా, ధరల కంట్రోలు, రేషనింగు ప్రవేశపెట్టవలసి వస్తుందని కేంద్ర ఆహారమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ హెచ్చరించారు.

ఆహారధాన్యాలకు రేషనింగు, ధరల కంట్రోలు, ప్రవేశపెట్టవలసివచ్చినట్లయితే వ్యాపార సంఘము, పార్టీలు తమను ఎంతో పత్తిడి చేస్తున్నాయంటూ యి తరహా చర్యలు పత్తిడిని విరోధంగా నెట్టుకు వచ్చాయనీ. అయితే రోజురోజుకు పెరిగిపోతున్న పప్పుల ధరలధోరణి యిదేవిధంగా ఉండేపక్షంలో, పరిస్థితికి లొంగిపోవలసి వస్తుందనీ అయిదవ భారత ధాన్యపు పన్నులు మహాభారతం యీ శాయంత్రం ప్రసంగిస్తూ ఆహారమంత్రి స్పష్టంచేశారు.

సమస్త చిక్కులకు ధరలంకుటోలు, రేషనింగు నివారణోపాయమని తాను భావించటం లేదన్నారు. అయినా, ఆహార ధాన్యం ధరలు ఉత్పత్తుగా పెరిగేటట్లయితే అంతకంటె గత్యంతరం లేకపోవచ్చునన్నారు.

"వచ్చే మూడుమాసాల్లోను—జులై—సెప్టెంబర్—ధరలు హెచ్చకుండా అదుపులో ఉండేటట్లు వ్యాపారస్థులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వారి హితునిగా నేనీ సలహా యిస్తున్నాను. ఇది మహా గడ్డు సమయము. ఈ మూడు మాసాల్లో వ్యాపారస్థుల ధోరణి ఏ విధంగాఉండేదీ అందరూజాగ్రత్తగా కనిపెట్టి ఉంటారు. ఈ మూడు మాసాలు తరువాత కొత్తపంటలు వస్తుంది. సాధారణంగా అప్పుడు వస్తువులు సమృద్ధి పెరుగుగా ఉంటుంది" అని శ్రీ పాటిల్ చెప్పారు.

వైదేశులలో యుద్ధంగా పోరాటం జరిగినప్పుడు ఆహార ధాన్యాల ధరలు గట్టిగా అదుపులో ఉంచినందుకు వ్యాపారస్థులు అభినందిస్తూ, అటు తరువాత మాత్రం వ్యాపారస్థుల ప్రవర్తన అంత ఉదాత్తంగా, లేనందుకు మంత్రి విచారం వెలిబుచ్చారు.

"ఇటీవల ఆహారధాన్యాల ధరలు పెరగటం ఆరంభిచాయి. చక్కెరను బ్లాక్‌మార్కెట్‌లో అమ్మినందుకు అనేకమంది చక్కెర వ్యాపారస్థులపై చర్య తీసుకొనవలసి వచ్చింది. ఈ పరిస్థితి బాగాలేదు" అన్నారు.

భారతదేశం తనకు కావలసిన ఆహారధాన్యాలు 96 శాతందాకా ఉత్పత్తి చేస్తున్నదనీ కాబట్టి పరిస్థితి, కాందరు చెబుతున్నంత క్లిష్టంగాలేదనీ ఆయన తెలిపారు.

వచ్చే పది సంవత్సరాలలోను దేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తిని తగినంతగా పెంపు చేసి, దిగుమతులు ఆవసరాన్ని తొలగించుననే ఆశిస్తున్నామన్నారు.

రైల్వేలలో దొంగతనాలు, మోసాలు

మంత్రి రామస్వామి విజ్ఞప్తి

మధుర, జూలై 7: ప్రజలకు రైల్వే రవాణాలో నమ్మక కలగాలంటే ప్రస్తుతం రైల్వే రవాణాలో జరుగుతున్న మోసాలు, దొంగతనాలను తుడుముట్టింపవలసి కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి, శ్రీ ఎస్. వి. రామస్వామి నేడిచట వెల్లడించేశారు.

మధుర సరకుల షెడ్డుకుచేరిన సరకులను వీధి వీధికివెళ్ళి యిచ్చే పద్ధతికి ప్రారంభోత్సవం జరుపుతూ వారు సరకులను దించి వుంచిన ప్రాంతంనుండి గొడౌన్‌కు చేరవేయటంలో కల చిక్కులను తొలగించటానికి ఈ పద్ధతిని ఏర్పాటు చేసినట్టు వారు తెల్పారు.

రైల్వేల రవాణాశక్తిని పెంచే ఉద్దేశంతో దేశం మొత్తంమీద సగటున ఏడురోజుల కొకసారి వచ్చే వేగపు వర్తమాన మెలుగురోజులకొకసారి తీసుకురావటానికి రైల్వే మంత్రిత్వశాఖ ప్రయత్నాలను జరుపుతున్నదని వారు చెప్పారు.

విద్యుత్ సంపదను వినియోగంలోకి తీసుకురావడానికి నిరాలస్య కృషి

ముఖ్యమంత్రి వివరణ

అమ్మనగల్లు పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ప్రారంభోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7:

అమ్మనగల్లుబ్లాక్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్రంలో విద్యుత్ సంపదను సమీకరించి, వినియోగానికి తీసుకురావడంలో ఇక కాలాన్ని ఎంతమాత్రం వృథా చెయ్యడం జరగదని ఉద్ఘాటించారు.

మూడవ ప్రణాళికలో చిన్న నీటిపనుల కింద వ్యయాన్ని 18 కోట్లనుండి 25 కోట్లకు పెంచాము.

అమ్మనగల్లు బ్లాక్ సాధించిన అభివృద్ధిని ముఖ్యమంత్రి మెచ్చుకున్నారు. మైసూరు ప్రభుత్వంతో ఇప్పుడువున్న సత్సంబంధాలు ఇట్లాగే కొనసాగే పక్షంలో ఎగువ కృష్ణా ప్రాజెక్టువలన నల్లమాల్ నగర్ జిల్లా లాభిచే పరిస్థితి వున్నదన్నారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి సా గతంచెప్పారు. రాష్ట్రానికి శ్రీ సంజీవరెడ్డి చేసిన సేవలకు అభినందించారు. పంచాయతీ సమితి కార్యకలాపాలనుగురించి సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి నివేదిక పఠించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అమ్మనగల్లు ప్రజలు 2 ఎకరాలభూమిని, 10 వేల రూపాయలను నిరాటంకంగా ఇచ్చినట్లు తెలియజేశారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భంలో అమ్మనగల్లు బ్లాక్‌లో సాంద్ర వ్యవసాయపథకానికి గూడా ప్రారంభోత్సవం చేశారు. ఇందుమూలంగా ఈ బ్లాక్ ప్రాంతంలో ఆరుదవు సేద్యానికి అధికమైన సౌకర్యాలు కల్పన అవుతాయి ఇప్పుడే ఈ బ్లాక్‌ప్రాంతములో 40 వేల ఎకరాలలో ఆరుదవు సేద్యం అవుతున్నది.

జిల్లాలో విద్యావ్యాప్తికి ఎక్కువ మొత్తాలను కేటాయించడం అవసరమని జిల్లా కలెక్టరు శ్రీ ఖురేషీ అన్నారు. రాజోలబండ కాలువకు నీటిని సరఫరా చేయడంతో జరుగుతున్నదని, ఆటువంటి ఆస్యాలు జరక్కుండా చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దాస్ ఎదనమర్పణతో సభ ముగిసింది.

చైనా రష్యా ఘర్షణ:

మాస్కో చర్చలలో ద్వితీయ విఘ్నం

2-వ రోజు చర్చలు జరగలేదట

పారిస్, జులై 8:

చైనా, రష్యాలమధ్య సిద్ధాంతాలపై జరుగుతున్న చర్చలలో నిన్నటి పరిణామాలపై సోవియెట్ వార్తాసంస్థలు కాని, చైనా వార్తాసంస్థలు కాని నిన్న ఒక్కపదమైనా పలుకలేదు.

కమ్యూనిస్టు సిద్ధాంతంపై సోవియెట్ రష్యాతో ఏర్పడిన వివాదంలో చైనాకు వకాల్తా పుచ్చుకొన్న థోరణిలో వ్యవహరిస్తున్న అల్బేనియా టెలిగ్రాఫిక్ ఎజెన్సికూడా సోవియెట్ అధికార వార్తాసంస్థ "టాస్"వలె, నవచైనా వార్తాసంస్థవలె మౌనం వహించినది.

లెనిన్‌హిల్స్‌లో శుక్రవారంనుంచి సోవియెట్, చైనీస్ కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులమధ్య రహస్యంగా చర్చలు జరుగుతున్నవి. నిన్న వీరు విశ్రాంతి తీసుకొన్నారని, సమావేశమే జరుపలేదని ఒక సోవియెట్‌వర్గంద్వారా తెలియవచ్చింది. మొన్నమటుకు ఉభయ ప్రతినిధివర్గాలు చాలా గంటలసేపు సమావేశం జరిపినట్లు తెలుస్తున్నది.

మొన్నటికి చర్చలు ముగిసినమీదట అధికార ప్రకటన వెలువడ లేదు. నిన్న ఉదయం సోవియెట్ పత్రికలలోకూడా ఆ సమావేశం గురించి ఎట్టివ్యాసమైన లేదు. గతపక్షం రోజులుగా ఉభయపక్షాలమధ్య సాగుతున్న వాగ్వివాదాల ప్రసక్తికూడా ఎత్తలేదు.

లెనిన్‌హిల్స్‌లోనే మకాంచేసిన చైనీస్‌బృందం శివారులోని దాచాకు మకాం మార్చినట్లు తెలుస్తున్నది.

సమాధాన సాధనోద్దేశంతో ప్రారంభమైన చైనా—రష్యా మంతనాలు ఎక్కువరోజులుసాగే కళయేమీ కూపెట్టడం లేదని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. మరొక ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలమహాసభవిర్చాటుచేయడానికి మించి ఎట్టి సమాధానం కుదరబోదని పాశ్చాత్యరాజ్యం పరిశీలకులుఅభిప్రాయపడుతున్నారు.

రష్యా అసమంజస వైఖరి

చైనా నిశితవిమర్శ

పెకింగ్, జూలై 8: చైనా రాయబారి కార్యాలయంలోని ముగ్గురు అధికారులతో సహా పదుగురు చైనీయులను సోవియెట్ ప్రభుత్వం అసమంజసమని చైనా విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ లియోసియావో నిన్న నిక్కడ విమర్శించారు.

సోవియెట్ కమ్యూనిస్టుపార్టీతో చైనా పార్టీకి సిద్ధాంతాంపై ఏర్పిన విభేదాలు గురించి ఒక కరపత్రాన్ని వీరు పంచిపెట్టినట్లు రష్యా ఆరోపించింది.

వారికి స్వాగతమిచ్చేందుకై ఉద్దేశించబడిన సభలో శ్రీ లియూసియావో ప్రసంగిస్తూ చైనీయుల ప్రవర్తన సక్రమమని, దోషరహితమని ప్రకటించినట్లు నవచైనా వార్తాసంస్థ తెలియజేసింది.

చైనా ఉపప్రధాని చెన్ యీ యిలా ప్రసంగించారు:

"అమెరికా సామ్రాజ్యవాదులూ, టిటోయిస్టులూ చైనా రష్యాలమధ్య చీలికలు రావాలని మహా కాంక్షిస్తున్నారు. కాని చైనా, రష్యా ప్రజలు ఐక్యతనే అభిలషిస్తున్నారు; సామ్యవాద రాజ్యాల ప్రజల అభీష్టమూ, ప్రపంచ అభ్యుదయ ప్రజల అభీష్టమూ యిదే.

"మార్క్స్, లెనిన్ విప్లవ లక్ష్యాలను, ఐక్యతను మనం పాటించి చీలికలు నివారించాలి. మనకు దగ్గరివారి, సన్నిహితులయినవారి మనను నొప్పించము. శత్రువు సంతోషం కలిగించే చర్యా తీసుకోము."

ప్రజలపై సోవియట్ ఆంక్షలు

బహిష్కృతులతో ఒకరైన మీచాస్‌కాగ్ (మాస్కోలోని చైనా రాయబారి కార్యాలయోద్యోగి) ఈ సభలో మాట్లాడుతూ చైనా కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయాలను ప్రజలు తెలుసుకోకుండా సోవియెట్ అధికారులు వారిని బలవంతాన నిరోధిస్తూ వస్తున్నారు. కాగా వారు చైనా పార్టీ పత్రికలేని వారు బాహాటంగా ఖండించి దూషణలు కూడా చేసేవారని తెలియజేశారు.

కొథారివారి సూపర్ ఫాస్ఫేటుతో

మీ పొలాన్ని సారవంతం చేస్తే, మీ ఫలసాయాలు పెరుగుతాయి

ఇవి మీ పొలములో ఫాస్ఫేటు కొరతను తీర్చును. అత్యధికంగా సత్తువ కల్గించే పదార్థాలు చేరి వుండడం చేత పేళ్లకు ఇంపును కల్గించును. త్వరగా ఏపుగా పెరిగి పంటసాయాన్ని అధికం చేయడానికి ఉపకరించును. ఒక ఎకరం పొలంలో ఉత్తమ ఫలితాలను పొందడానికి 100 కిలోలు చాలు. అభివృద్ధిపరచబడిన వ్యవసాయ విధానాలలో అధిక లాభాలను పొందే మార్గాలను కొథారీగుణ్ణము మార్కు సూపర్‌ఫాస్ఫేటు సూచించును.

KOTHARI'S SUPERPHOSPHATE 100Kg KS

కొరిపోకుండా ఉండేటట్లు, దొంగతనంగా తీసుకోడానికి వీలులేకుండా ఉండేటట్లు ప్రతి కొథారీ గుణ్ణము మార్కు సూపర్‌ఫాస్ఫేటు బస్తాకూడా సెక్షీనులో కట్టబడినది.

మీ పొలంలో పాతును ప్రయత్నించండి...కొథారి గుణ్ణము మార్కు సూపరు ఫాస్ఫేటులో

తయారీ బ్లూ మౌంటెన్ ఎస్టేట్సు & ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఓరియంటల్ బిల్డింగ్స్, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1

IWT/KS/BM/1953

అడిసన్స్ పెయింట్స్ & కెమికల్స్ లిమిటెడ్

మద్రాసు - 11

వారు, తమ

ప్రాంతీయ విక్రయ కార్యాలయం (దక్షిణ మండలం)

తేదీ 8 జూలై 1963 నుండి

331/333, తంబుచెట్టి వీధి, (నాలుగవ అంతస్థు)

మద్రాసు - 1

నందు పనిచేయుచున్నదని ప్రకటించ మిక్కిలి సంతసిస్తున్నారు.

ఫోన్: 22811 తంతి: SPARTAN

ఏ పెన్ అయినా బాగా వ్రాస్తుంది.

పైలట్ సిరాతో

తయారుచేసినవారు:

ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: కాథలిక్ సెంటర్

ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1.

PILOT INK ROYAL

IWT/PP/1/2129

ప్రొడక్షన్ వర్కర్లుగా ఉద్యోగాలు

దిగువ అర్హతలు గలిగిన యువకులకు గొప్ప ఉద్యోగావకాశములు లభించగలవు.

వయస్సు: 18—25 సం॥ముల మధ్య.

అర్హత: ఇ.ఎస్.ఎల్.సి. పరీక్ష ప్యాసు అయివుండాలి లేక దానికి సమ అర్హత.

ఎత్తు: 5'—7" తూకము: 135 పౌన్లు.

పూర్వానుభవము అవసరము లేదు. ఎన్నుకోబడినవారు ఒక సంవత్సర కాలము శిక్షణ పొందవలెను. ఆ కాలమునకు నెలకు కనీసము రు. 75/— స్టయిఫండు యివ్వబడును. శిక్షణ కాలమునందుకూడా ఎక్కువ సంపాదించుటకు గొప్ప అవకాశములున్నవి.

ఎత్తు, తూకము, వయస్సు మరియు అర్హతల వివరములు తెలియజేస్తూ, కవరు మీద దరఖాస్తుచేయు ఉద్యోగ వివరము తెల్పి, వ్రాయండి:

ది పర్సనల్ ఆఫీసర్,
పోస్టు బాక్సు నెం. 5285,
మద్రాసు-19.

ఈ గుర్తుగల చీరను సౌందర్యమునకై

ఫాషన్‌కై, ఎక్కడైనా...

ధరించవచ్చును

బిపిన్

నయలాన్ జార్జెట్

సాదా మరియు ప్రింటెడ్ చీరలు

పురుషులకై...

బిపిన్

టెరిలీన్ షర్టింగులు

ఇంతకన్నా మంచి రకమైనవి లేవు!

బిపిన్

శిల్క్ మిల్స్ కంపెని ప్రయివేట్ లిమిటెడ్

12 డాక్టర్ బోస్, మద్రాసు-14

RPY-4

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ బహుళ తదియ మంగళ వారం

1963 సం॥ జూలై 9 మంగళవారం మం॥ తదియ రా. 2-47; శ్రవణం వ. 3-32; వర్జ్యం సా. 7-31 ల 9-7 కు.

బు॥ చవితి జూలై 10 బుధవారం బు॥ చవితి రా. 1-43; ధనిష్ఠ వ. 3-24; వర్జ్యం రా. 10-27 ల 12-1 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథము లెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ ఆషాఢ బహుళ తదియ మంగళ వారం

పాటిల్ హెచ్చరిక

ఆహార ధాన్యాలకు మళ్ళీ కంట్రోలు, రేషనింగ్ పెట్టవలసి వస్తుందని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చేసిన హెచ్చరిక వర్తకుల నుద్దేశించి చేసినదే అయినప్పటికీ, ప్రజలలో తప్పకుండా భయాందోళనలు కలిగిస్తుంది. యుద్ధానంతరం కొన్ని సంవత్సరాలపాటు రేషనింగ్ కంట్రోలువల్ల పడిన అవస్థలు ఇంకా మరచిపోనందున మళ్ళీ అలాంటి పరిస్థితి రాకూడదని కోరుకోవడం సహజం. అయితే పంటలు సరియైన పద్ధతిలో క్రమంగా జరిగినట్లయితే ప్రస్తుత ఆహార ధాన్యాల నిల్వలను బట్టి, కంట్రోలు రేషనింగ్ వంటి తీవ్ర చర్య తీసుకోవలసిన అగత్యమే కన్పించదు.

చైనా భారత భూభాగంపై దండయాత్ర చేసిన వెంటనే పరిస్థితి విషమించవచ్చునేమోనన్న అనుమానంతో ప్రజలకు కావలసినన్నిత్యావసరవస్తువుల పంపిణీని వీలయినంతమటుకు సహకార సంఘాల ద్వారా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో 400 కేంద్ర సహకార సంఘాలు, దాదాపు 4000 ప్రాథమిక సహకార సంఘాలు నెలకొల్పాలని ప్రభుత్వం ప్లాను వేసుకున్నది. కాని ఆ తరువాత ఈ సహకార సంఘాల ఏర్పాటు కార్యక్రమం అంత ముందుకు సాగలేదు; బహుశః నీతి నిజాయితీతో వ్యవహరించి అవాంతర పరిస్థితి సమయంలో ధరలు పెరగకుండా చూస్తామని, దేశభక్తిలో తామేవర్గానికి తీసుపోమని వర్తకులిచ్చిన హామీయే సహకార సంఘాల ఏర్పాటులో ప్రభుత్వం పట్టదల సడలడానికి కారణమై ఉండవచ్చు. వర్తక సంఘాల అధ్యక్షుల నుండే ఇలాంటి హామీలు రావడంవల్ల ప్రభుత్వం వాటిని పూర్తిగా విశ్వసించిందంటే తప్పులేదు. అయితే ఈ హామీలు అట్టే కాలం నిల్వలేదు. చైనాతో ప్రత్యక్ష యుద్ధం ఆగిపోయిన మరుక్షణం నుంచీ మళ్ళీ ధరలు పెరిగిపోవడం ప్రారంభమైంది. యుద్ధప్రమాదము, ప్రభుత్వం విస్తృతంగా సహకార సంఘాలను ఏర్పాటు చేసే ప్రమాదం తొలగిపోయినట్లే గనుక ఈ అవకాశాన్ని స్వార్థలాభానికి వినియోగించుకోవచ్చునని వర్తకులు విపరీతంగా ధరలు పెంచుతున్నారనే అభిప్రాయం ప్రజలలో ఏర్పడింది. ముఖ్యంగా వర్తక వర్గంలో ఇది స్పష్టంగా కన్పిస్తోంది. ఫ్యాక్టరీలలో వస్త్రోత్పత్తి చెప్పదగా తగ్గిపోయినా, ప్రభుత్వం కూడా తగినంతగా కోటాలిస్తున్నా ప్రజలకు మాత్రం కనీస అవసరాలకు సరిపోయినంతైనా లభించడం లేదు. కోటాలు దాచి బ్లాక్ మార్కెట్లలో అమ్ముకుంటున్నారని ఫిర్యాదులు బహుళంగా విన్పిస్తున్నాయి. ఆహార ధాన్యాలు చాలినంతగా ఉండే తరుణంలోనే, సప్లయిని కృతకంగా అదుపుచేసి ధరలు పెంచుతుంటే, పాత ధాన్యం అయిపోయి కొత్త ధాన్యం ఇంకా చేతికి రాకుండా ఉంటే కొత్త పాత సందున అంటే ఇప్పటి నుంచీ ఈ మూడు నెలల్లో ధరలు ఇంకా ఎంత పెరుగుతాయో చెప్పలేం. కనుక పాటిల్ హెచ్చరిక కు కారణమేమిటో తెలుస్తూనే ఉంది.

దేశానికింకా చైనావల్ల ఉపద్రవం తొలగలేదని అవాంతర పరిస్థితి కూడా ఇంకా అలాగే ఉన్నదని వర్తక వర్గాలవారు గ్రహించి, నిత్య జీవితావసర వస్తువుల పంపిణీలో తమపై గల బాధ్యతను, లోగడ తామిచ్చిన హామీలను జ్ఞప్తికి తెచ్చుకోవడం మేలు. తయారు దుంచిన విశ్వాసానికి ద్రోహం చేసినట్లయితే, ప్రభుత్వం కంట్రోలు రేషనింగ్‌లను అమలుపరచక తప్పనిస్థితి ఏర్పడుతుంది. ఇందువల్ల ప్రజలకు ఎన్ని ఇబ్బందులు కలుగుతాయో వర్తకులకు కూడా అన్ని ఇబ్బందులు తప్పవు. కనుక వర్తకులు ప్రభుత్వంతో సహకరించి కంట్రోలు, రేషనింగ్ అవసరం లేకుండా చేయగలరని ఆశిస్తున్నాం.

కార్మిక భీమా పథకం పనితీరు

పరిశీలనకు సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 6: కార్మికుల ప్రభుత్వ భీమాపథకం ఏవిధంగా పనిచేసు న్నదీ పరిశీలించటానికి భారతప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, పరిశ్రమలశాఖల సహాయమంత్రి శ్రీ సి. ఆర్. సుబ్రహ్మణ్యరామన్ అధ్యక్షులుగా ఒక సైపిక సంఘాన్ని నియమించింది.

ఈ పథకం ఇంతకూ సంతృప్తికరంగా పనిచేయటానికి కార్మికులు ప్రభుత్వ భీమా సంస్థ స్వరూపం, నిర్వహణలో ఎటువంటి మార్పులు అవసరమో ఈ సంఘం సిఫారసు చేస్తుంది.

సంఘంలో మంత్రులు శ్రీ భక్తవత్సలం, శ్రీ పి. కె. గుప్త, శ్రీ ఎం. డి. చౌదరి, సుబ్రమణ్యం ప్రతినిధులుగా శ్రీ జి. వి. పురాణిక్, శ్రీ చరణ్‌రాం, శ్రీ ఆర్. కె. పరీఖ్ కార్మిక ప్రతినిధులుగా శ్రీ జి. రామానుజం, శ్రీ జి. వి. చిట్నీస్, శ్రీ బగారాం తుల్‌పులే ఉన్నారు.

విద్యాసంస్థలకు నామకరణం

తనపేరు పెట్టతగదని నెహ్రూ

చండీగఢ్, జూలై 7: కళాశాలలు, ప్రాముఖ్యతల తదితర ప్రజాసంస్థలకు తమ పేరు పెట్టటాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ తీవ్రంగా ఖండించారు.

ఇటువంటి ఒక వైద్యసంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ వారు తమపేరును కళాశాలలు తదితరసంస్థలతో జతచేసే ఉద్దేశం తమకు సంపూర్ణంగా లేదని తాము ప్రధాని అయి ఉన్నంతమాత్రాన ఇటువంటి సంస్థలపై తమపేరుచెక్కడమనటం బాగుండలేదని ఇట్టి వైద్యసంస్థకు ఏ ప్రఖ్యాత వైద్యుని పేరో పెడితే బాగుంటుందని అన్నారు.

ప్రారంభంలో ఈ సంస్థ డైరెక్టరు ప్రసంగిస్తూ ఈ సంస్థకు వారిపేరిట నామకరణం చేయటానికి అనుమతించవలసిందిగా కోరారు.

సిద్ధాంత ఘర్షణ-2-

మాస్కో-పెకింగ్ స్పర్ధ

హెచ్. ఆర్. సీటన్ వాట్సన్

[గత ఆదివారం తరువాయి]

1959 సంవత్సరారంభంలో చైనా—రష్యా సంబంధాలలో స్పష్టత ఏర్పడింది. సోషలిస్టు రాజ్యాలన్నీ ఒకే సమయంలో కమ్యూనిజాన్ని చేరుకుంటాయనే సిద్ధాంతాన్ని 21వ పార్టీ మహాసభలో క్రుశ్చేవ్ వెల్లడి చేశాడు. ఇది అందరినీ సరిదిద్దడానికి చేసింది. కాని రష్యా ఫార్మోజా విషయంలో చైనాను బలపరచకపోవడం మూలాన, భారతదేశంపట్ల, మరితర కొత్త రాజ్యాలపట్ల రష్యా ప్రదర్శించిన వైఖరి మూలాన చైనా క్రోధభావం అలాగే ఉండిపోయింది. ఈ క్రోధ భావం రెండు కారణాలవల్ల ఇంకా ఎక్కువ అయింది. అందులో ఒకటి—చైనాలో ఆర్థిక స్థితి కమ్యూనుల వలన గందరగోళము అవడం, వాటి ననుసరించి తలపెట్టిన విద్వేషమైన చిన్న—పెద్ద పరిశ్రమల పథకాలు తగ్గించబడుటం. రెండవది—ఆసియాలో, ఆఫ్రికాలో, లాటిన్ అమెరికాలో సోషలిస్టుకాని దేశాలు సోవియెట్ రష్యా నాయకత్వం పెరుగుతూ ఉండడం, చైనా కష్టాలను గురించి తలపెట్టకపోవడం వారికి మరీ భరింపరానిదైనది.

1959 ఏప్రిల్‌లో రెడ్‌ఫ్లాగ్ అనే పత్రికలో లూ—చౌ—లీ అనే ఆయన (పోలిట్ బ్యూరోలోని ఒక సభ్యునికి గాని సభ్యులకుగాని, ఒక వర్గానికి ఇది మారుపేరు) ఈజిప్టులో నాసర్ ప్రభుత్వాన్ని అతి తీవ్రంగా తూలనాడాడు. ఆతని టాటస్ చైఖరిని ఖండిస్తూ ఇలా అన్నాడు: "తూర్పు కాదు. పడమర కాదు అనే నినాదం మిత్రుణ్ణి శత్రువులుగా చూపించడానికి, ఆలోచించి వేసిన ఎత్తు. ఈ నినాదం అర్థం మిత్రులూ కాదు, శత్రువులు కాదు అని. అయితే మిత్రులు అక్కరలేదనే వారిని చూచి శత్రు చెవ్వదూ భయపడడు. నిజాని కిది శత్రుపక్షంలో చేరడానికి మొదటి మెట్టు."

ఈ వ్యాసం నాసర్‌ను 1927 నాటి చాంగ్—కై—షేక్‌తో పోల్చింది. నాసర్—చాంగ్ ఇద్దరూ కమ్యూనిస్టులను జైలులో పెట్టడం పేర్కొన్నది. 1927 లో జరిగిన దారుణ సంఘటనలు జ్ఞప్తిలో ఉన్నట్టు, చైనా కమ్యూనిస్టులకు మాస్కో యిచ్చిన ప్రమాదభూయిష్టమైన సలహా ఈ వ్యాసకర్త మనస్సులో మెదలుతూనే ఉన్నది. నాసర్‌కి వ్యతిరేకంగా చెప్పినదంతా, శ్రీ నెహ్రూ విషయంలో కూడా చెప్పవచ్చు. తటస్థ రాజ్యాలకు సోవియెట్ రష్యా విధాన మిచ్చే మద్దతును ఖండించడమే ఈ వ్యాసం, నిగ్గు. అభ్యుదయకర దృష్టిగల జాతీయ బూర్జువాలు ప్రభుత్వ యాజమాన్యం కింద నడిచే వ్యవస్థలు, కొత్తగా ఏర్పడిన దేశాలలో నిర్వహించగల పాత్ర పట్ల సోవియట్ రష్యా అనుసరిస్తున్న సిద్ధాంతాన్ని చైనా నిమాత్రం అంగీకరించడంలేదు.

పూర్వ ఔన్నత్యం, ఆదర్శ విషయంలో నిర్దుష్టమైన భేదాభిప్రాయం, భారతదేశాన్ని చూచి ఓర్వలేనితనం, ఆర్థిక ఒత్తిడి మొదలైనవన్నీ కలిసి, సోవియట్ విధానం పట్ల వైరభావానికి కారణ మైనాయి. 1959 మార్చిలో టిబెటమరి తిరుగుబాటు, భారతదేశానికి దలైలామా పలాయనం పరిస్థితిని మరింత అధ్వాన్నం చేశాయి. టిబెట్ శరణార్థులను చూచేటికి భారత ప్రజా బాహుళ్యం దృష్టి, చైనాతో ఉన్న పరిహారాన్ని మరలింది. చైనా సైన్యం తమ ప్రదేశాన్ని ఎంతో ఆక్రమించుకున్నట్టు తెలుసుకోవడం జరిగింది ఇంతటితో చైనాతో గట్టిగా ధైర్యంతో వ్యవహరించాలని భారత ప్రజాబాహుళ్యం శ్రీ నెహ్రూను వత్తిడి చేశారు. ఈవిధంగా చైనా భారత తగాదా బహిరంగమైనప్పుడు ఉభయదేశాలు తమకు మిత్రులని వారు స్నేహభావంతో తగాదాను పరిష్కరించుకుంటారని మాత్రమే శ్రీ క్రుశ్చేవ్ చెప్పాడు. ఇలా చెప్పిం తర్వాత ఆయన అమెరికా వెళ్లాడు. ఆ తర్వాత సెప్టెంబరు 30 న పీకింగ్ వెళ్లాడు. ఈసారి ఆయనకు ఇచ్చిన స్వాగతము క్రిందటిసారికన్నా మందంగా ఉంది. ఆయన వెళ్లే సమయంలో మామూలుగా ఉభయదేశాలు కలిసి చేసే సమిష్టి ప్రకటన చేయలేదు. తాను మాత్రం ఒక ప్రకటన చేస్తూ శ్రీ క్రుశ్చేవ్ ఇలా అన్నారు :—

"సోవియెట్ రష్యా కమ్యూనిస్టులమైన మేము ప్రచ్ఛన్న యుద్ధాన్ని ముగించడానికి మా సర్వశక్తులను ఉపయోగించడం, మా పవిత్ర ధర్మమని, ప్రాథమిక విధి అని భావిస్తున్నాము".

1959 వ సంవత్సరం చైనా కమ్యూనిస్టుపార్టీలో అతి తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. అతివాద వర్గ విధానాలు దేశ ఆర్థిక దుస్థితికి కారణమని మితవాదవర్గం తీవ్రంగా ఖండించింది. 1959 ఆగస్టులో కేంద్ర సంఘం లూషాన్‌లో సమావేశమైంది. ఆ సమావేశంలో ఈ ఘర్షణ మిన్నుంటింది. డేవిడ్ ఛార్లెస్ అనే అతను "చైనా క్వార్టర్లీ" పత్రికలో వ్రాస్తూ రక్షణ మంత్రి పెంగ్—టెహ్‌యె మితవాద వర్గానికి నాయకత్వం వహించినట్టు తెలిపాడు. చైనా నుంచి పారిపోయి వచ్చిన శరణార్థుల నుండి ఈయన ఈ సంగతి తెలుసుకున్నాడు. ఆ సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ దాకా ఈ రక్షణమంత్రి తూర్పు యూరపును, సోవియెట్ రష్యాను సందర్శించాడు. ఆ సమయంలో చైనా నాయకత్వాన్ని విమర్శిస్తూ ఒక వివేకినను తయారుచేసి సోవియెట్ రష్యాకు అందజేశాడట. సోవియెట్ రష్యా నాయకులు చైనా మితవాద నాయకులు కలిసి ఏకాభిప్రాయానికి వచ్చినా చైనా అతివాద వర్గాన్ని ఏమీ చేయలేకపోయారు. ప్రస్తుతం అనండిస్తున్న విధానాన్నే బలపరుస్తూ లూసాన్ సమావేశం తీర్మానించింది. సెప్టెంబరు ఆఖరున అనగా శ్రీ క్రుశ్చేవ్ పీకింగ్ చేరే చేరడంతోనే శ్రీ పెంగ్‌ను రక్షణ మంత్రి పదవినుంచి తొలగించేశారు.

ఆ తర్వాత జరిగిన పెద్ద సంఘటన 1960 ఏప్రిల్ 22 న లెనిన్ 99 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని Red blag పత్రికలో పడిన వ్యాసం. చైనా రష్యా ఘర్షణలో ప్రధాన సమస్య ఏది అన్నది ఆ వ్యాసంలో స్పష్టంగా వెల్లడైనది. "యుద్ధము తప్పనిసరి" అనేది చైనా సిద్ధాంతం. అణుయుద్ధం మానవజాతికి వినాశకరమని సామ్రాజ్యవాదులు చెప్పే మాటలు బూకరింపులని, అది తాము అంగీకరించమని చైనావారి వాదన. ఒకవేళ సామ్రాజ్యవాదులు అణ్వస్త్రయుద్ధానికి దిగినప్పటికి భరవారేదని, ఎందుకనంటే ఎంతమంది బలి అయినా చివరకు దానికి తగిన నష్టపరిహారం వస్తుందని వారి విశ్వాసం.

"విజయులైన ప్రజలు, నష్టపడివున్న సామ్రాజ్య తత్వంమీద, అతి శీఘ్రకాలంలో పెట్టుబడిదారీ విధానం సృష్టించిన నాగరికత కన్న, వెయ్యిరెట్లు ఉత్కృష్టమైన నాగరికతను నిజముగా సౌందర్యమైన భవిష్యత్తును సృష్టించుకొనగలరు."

ఆ మేరిలో చైనా—రష్యా సంఘర్షణ మరింత హెచ్చింది. జూన్ మాసంలో రుమేనియా కమ్యూనిస్టు మహాసభ బుడాపెస్టులో జరిగింది. ఆ సభలో చైనా ప్రతినిధి శ్రీ పెంగ్‌చన్, శ్రీ క్రుశ్చేవ్ అతి తీవ్రంగా పోట్లాడుకున్నారు. శ్రీ డేవిడ్ ఛార్లెస్ కథనం ప్రకారం తన అభిప్రాయాలను సోవియెట్ పార్టీకి తెలియజేశాడని శ్రీ పెంగ్‌టోహ్‌యెని బాధపెట్టారని శ్రీ క్రుశ్చేవ్ వారిని మందలించాడు. ఇంతేకాక సోవియెట్ రష్యా పట్ల అవలంబించిన వైఖరిని ఎదిరించడం వలన మంచూరియా కమ్యూనిస్టుపార్టీ మాజీ—నాయకుడు బాధకు గురి అయి ఆత్మహత్య చేసుకున్నాడని కూడా శ్రీ క్రుశ్చేవ్ అన్నాడు.

1960 సంవత్సరం నవంబరు డిశంబరులో ప్రపంచంలోని కమ్యూనిస్టుపార్టీలన్నీ కలిసి రష్యా—చైనా సంఘర్షణను గురించి నెల రోజులపాటు తర్జన భర్జన చేసుకున్నాయి. అయినా చివరకు జరిగింది 81 పార్టీలు కలిసి ఒక ప్రకటన చేయడం. దాని ఫలితం శూన్యం. ఆ ప్రకటన రష్యాకు విజయమన్నట్లుగా సుధీరంపజేసింది. కాని కొన్ని మాటలు చైనాను బుజ్జగించినట్లు అర్థ మివ్వాయి. కాని నిజానికి చైనా తన పట్టును ఏమాత్రం విడువలేదు. చైనాను ఆల్బేనియా గట్టిగా బలపరచింది. ఆల్బేనియా బలపరచడానికి కారణం ఇదివరకే చెప్పడం జరిగింది. దీనికి ఇంకా రెండు విషయాలను చేర్చాలి. మొదటిది—1955 లో యుగోస్లావియాతో శ్రీ క్రుశ్చేవ్ రాజీపడినప్పటినుంచి రష్యాతో ఆల్బేనియా సంబంధాలు అంత బాగా లేవు. యుగోస్లావియా—రష్యా సంబంధాలు బాగా ఉన్నప్పుడు ఆల్బేనియా గొణిగింది. అవి చెడిపోయినప్పుడు రష్యా యుగోస్లావియా మీద చర్య తీసుకుంటుందని ఆల్బేనియా ఆశించింది. కాని వారికి ఆశాభంగం కలిగింది. రెండవది—తూర్పు యూరపు ఉపగ్రహ రాజ్యాలలో రష్యాలోగాని, మరితర ఉపగ్రహ రాజ్యంలోగాని సరిహద్దు లేనిది ఒక్క ఆల్బేనియాయే. అందుకని ఆల్బేనియాకి రష్యా నుంచి వత్తిడి ప్రమాదం తక్కువ. రష్యాకు దూరంగా ఉండటం మొదటి సంవత్సరాలలో కాస్త యిబ్బందిగా ఉండేది. ఎందుకంటే రష్యానుంచి సప్లయిలు రావడం కష్టం అవుతూ ఉండేది. కాని రష్యాతో సంబంధాలు చెడిపోయినప్పుడు వీటిలో ఉన్నది. ఆల్బేనియా కాక చైనాకి ఇండోనేసియా, వియత్‌నాం పార్టీలు వత్తాసు యిచ్చాయి. కొన్ని ఆసియా, లాటిన్ అమెరికాల పార్టీలు బహిరంగంగా కాకపోయినా, గోప్యంగా ఎక్కువ మద్దతు నిచ్చాయి. కాని మొత్తంమీద ప్రపంచంలోని కమ్యూనిస్టు పార్టీలు పీకింగ్ కన్న మాస్కోనే ఎక్కువ బలపరచాయి.

ఈ 81 పార్టీలు చేసిన ప్రకటన ఒక నూతన భావం. నూచించింది. అది జాతీయ ప్రజా ప్రభుత్వ రాజ్యం (State of National democracy) అనేది. ఈ ప్రయోగము Peoples democracy కి భారత దేశంలాంటి జాతీయ బూర్జువా రాజ్యానికి మధ్య స్థితి నూచించడానికి ఉద్దేశించబడింది. మొదటి రకం రాజ్యంలో (జాతీయ బూర్జువా రాజ్యంలో) కమ్యూనిస్టులు ప్రతికూల వర్గంగా ఉంటారు. రెండవదానిలో రాజకీయ పలుకుబడిని కలిగివుండి తమ మాటను చెల్లించుకొనడమే కాక, చెల్లించుకుంటున్నారనే అభిప్రాయాన్ని కూడా వ్యాపింపజేస్తారు. జాతీయ ప్రజా ప్రభుత్వ రాజ్యానికి కావలసిన వాటిని ఈ పార్టీల ప్రకటనలోను సోవియెట్ రష్యా అధికార వ్యాఖ్యానాలలోను పేర్కొనడం జరిగింది. వాటిని కనక పరిశీలిస్తే తటస్థంగా ఉండే జాతీయ బూర్జువా రాజ్యాలకి, జాతీయ ప్రజా ప్రభుత్వ రాజ్యాలకీ భిన్నమైన రెండు ముఖ్య లక్షణాలు కనపడతాయి. మొదటి లక్షణం—వీని విదేశ విధానము సోవియట్ వర్గాన్ని అంటుకొని ఉండాలి. రెండవది— కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాధికారంలో లేకపోయినా, తన మాటను చెల్లించుకోగల శక్తిని కలిగిఉండాలి. ఈ సిద్ధాంతాన్నిబట్టి, క్యూబా జాతీయ ప్రజా ప్రభుత్వానికి తార్కాణంగా వర్ణించబడింది. ఇండోనీసియా, గినియా, ఘనా, మాలి దేశాలు కూడా ఆ దోవనే పోతున్న వన్నారు. కాని ఈ సిద్ధాంతం ప్రయోజనం లేనిదిగా రుజువైంది. ఎందుకనంటే త్వరలోనే క్యూబా People democracy గా "పెరిగింది." గినియా రష్యాలో తగాదా పడింది. మాలి అనుకున్న మార్గంలో నడవడం మానివేసింది. అంతేకాకుండా ఈ సిద్ధాంతంలో చైనా ఏమాత్రం ఆసక్తి చూపలేదు. భారత్, ఇరాక్, ఈజిప్టు పట్ల సోవియెట్ విధానాన్ని చైనా ఎదిరిస్తూనే వచ్చింది. కాని వారికి మాత్రం నాసర్ ప్రభుత్వం కన్న అభివృద్ధి నిరోధకమైన జాతీయ బూర్జువా ప్రభుత్వాన్ని మొరాక్కోలో బలపరచడానికి అభ్యంతరం లేకపోయింది. ఎవిడ్‌లో బానిసత్వాన్ని నిలబెట్టిన నవాబు ప్రభుత్వాన్ని బలపర్చడానికి అభ్యంతరం లేకపోయింది.

1961 మొదటి అరు మాసాలలోను మాస్కో—పీకింగుల మధ్య వైమనస్యం ఇంత బహిరంగంగా లేదు. అయినా రాజీ మాత్రం జరగలేదు. చైనాలో ఆర్థిక స్థితి క్షామం ఏర్పడినందుకు తగిన చెడిపోయింది. రష్యాచేసిన సహాయం చెప్పుకోతగినదిగా లేదు.

22 వ పార్టీ మహాసభలో రష్యా—చైనాల వైరుధ్యం తిరిగి బయటకు వచ్చింది. అప్పుడు చౌ—ఎన్—లై స్టాలిన్ సమాధికి అంజలి ఘటించాడు. అప్పుడే స్టాలిన్ వ్యతిరేకోన్మాదపు అక్కడనుంచి తీసివేయాలని మహాసభ నిర్ణయించింది. అప్పుడే ఆల్బేనియా రష్యాను నిందించింది. అరవ్వారు రష్యా—ఆల్బేనియాల మధ్య టపాసు యుద్ధం ఆరంభమైంది. చైనా పత్రికలు రష్యా కంటె ఆల్బేనియాను ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాయి. "నూర్మిస్టు వ్యవస్థ లయిన అబద్ధాంకోరు" అని క్రుశ్చేవ్‌కు ఆల్బేనియావారు నామకరణం చేశారు. చైనావారి ఖండనలు సోవియట్ విధానాలను "సవరణవాదులు" అని పేర్కొన్నాయి. 1962 వేసవి అంతా కూడా ఉన్నారు. అతల్వార తిరిగి తగాదా తలెత్తింది. మాస్కో ప్రయాణం సర్వసన్నద్ధుడు సమాధానం సాధ్యమని అనిపించింది. 1962 అక్టోబరులో అప్పటికి జర్మదేవ్ అయినా దయున్న చైనా రాయబారి తిరిగి మాస్కోకు వచ్చాడు. ఎంతో ఘనమైన స్వాగతమిచ్చారు. ఆ స్వాగత సమయంలో రష్యాలో ప్రముఖులైనవారందరూ ఉన్నారు.

క్యూబా ప్రమాదం, భారతదేశంపై చైనా దండయాత్ర ఒకే సమయంలో జరిగాయి. రష్యా—చైనాలే బలపరుస్తున్నట్టు కొన్ని రోజులు అనిపించింది. అయితే ప్రమాదస్థితి పోగానే క్రుశ్చేవ్ ఎటూ కాకుండా ఉండిపోయాడు. భారతదేశాన్ని గర్జించనందుకు, క్యూబాలో వెనుకాడినందుకు, ఆల్బేనియా ద్వారా రష్యాను చైనా తిట్టింది. నవంబరు పన్నెండవ సమయంలో (ఆల్బేనియా) హోన్‌కాపా మాట్లాడుతూ "మార్క్సిస్టు, లెనినిస్టు ద్రోహులు—క్రుశ్చేవ్, టిటో ముఠా, ఇటాలియన్ కమ్యూనిస్టుపార్టీ ముఠా" అని అనడమే దీనికి తార్కాణం. అదే ఉపన్యాసంలో ఇలా ఉన్నది :—

"శ్రీ నెహ్రూ నాయకత్వం క్రింద భారతదేశంలోని అభివృద్ధినిరోధక వర్గాలు చైనా భూభాగంపీద దండయాత్ర చేశాయి. ఈ దండయాత్ర అమెరికా, బ్రిటన్ కాక తదితర సామ్రాజ్యవాదుల ప్రేరేపణవల్ల కూడా జరిగిందని ఈమధ్య జరిగిన సంఘటనలవల్ల ఋజువైంది. చైనాపై దురాక్రమణ జరపడానికి ఈ దేశాలవారు భారతదేశానికి పెద్ద ఎత్తున ఆయుధ సహాయం చేస్తున్నారు."

అయితే "తదితర సామ్రాజ్యవాదులు" అనడంలో, ఆల్బేనియా ఎవరిని దృష్టిలో ఉంచుకొని ఇలా అంటున్నది ?

1962 చివరలో జరిగిన హంగేరియా, బల్గేరియా, చెకోస్లావాకియా, ఇటలీ కమ్యూనిస్టు పార్టీల మహాసభలో చైనా ప్రతినిధులకు ఇతర ప్రతినిధులకు ఘర్షణ జరిగింది. పేరు చెప్పకపోయినా క్యూబాలో రాకెట్ స్థావరాలను ఏర్పరచడంలో శ్రీ క్రుశ్చేవ్ గొడ్రెపోతుగా వ్యవహరించాడని, అని తీసివేయడానికి తర్వాత ఒప్పుకొనడంలో సంగిపోయాడని పీకింగ్ Peoples daily వ్రాసింది. ఈ ఆధునిక రివిజనిస్టులు ట్రాట్‌స్కీ చేసిన తప్పులనే చేస్తున్నారని జనవరి మొదటిలో Red flag పత్రిక వ్యాఖ్యానించింది. వారిని గురించి ఇంకా ఇలా అన్నది :—

"కార్మికులకు బూర్జువాంకు, సామ్రాజ్య దేశాలకు బాధిత దేశాలకు, పెట్టుబడి తత్వానికి సోషలిజానికి, న్యాయయుద్ధాలకు అన్యాయ యుద్ధాలకు, విప్లవానికి ప్రతి విప్లవానికి గల భేదంయొక్క ప్రాధాన్యతను వీరు గుర్తించడం లేదు. కొద్దిలో చెప్పాలంటే, మార్క్సు మత బోధనను, లెనిన్ మతబోధనను వీరు గాలికి వదిలారు."

1963 జనవరి 16 వ జ్యూరిలో సోవియట్ మండలి సోషలిస్టు యూనిటీ పార్టీ మహాసభలో మాట్లాడుతూ ప్రపంచ కమ్యూనిస్టుల మహాసభ కొత్తగా జరగాలనే సూచన గురించి శ్రీ క్రుశ్చేవ్ ప్రస్తావించారు. అలాంటి మహాసభ జరపడానికి అవసరం అధ్యంతరం లేదని తెలిసి దానివల్ల ప్రస్తుత భేదాభిప్రాయాలు తొలగిపోనవనే నమ్మకం తనకు లేదన్నాడు. పై పెచ్చు తగాదాలు ఎక్కువ కావచ్చునన్నాడు. కొంతకాలం ఆగుదాం రుంచిదని, ముందు ఈ దూషణ యుద్ధం ఆగాలని చెప్పాడు. దీనికి చైనా ప్రతినిధి సమాధానమని మాట్లాడుతూ యుగోస్లావియాను దొంగలుగా పిలిచాడు. తమయిన ఉపన్యాసం అదృష్టవేయడానికి పిలుపునిచ్చినట్టే అని "ప్రావ్దా" పత్రిక వ్యాఖ్యానించింది.

ఆ తర్వాత మార్చి మొదటి People daily పత్రిక ఆధునిక రివిజనిస్టులను తిడుతూ వరుసగా కొన్ని వ్యాసాలను ప్రకటించింది. "మార్క్సిస్టు—లెనినిస్టు విప్లవాన్ని ఎరిగిన వారమని చెప్పేవారు మందమవుతుంటే వీరికి వందలని తిట్టింది. తాము తమ వ్యతిరేకుల విమర్శలను తమ సమాధానాలతో సహా ప్రకటిస్తున్నామని, కాని తమ ప్రత్యర్థులు మాత్రం అలా చేయడం లేదన్నారు : "మీకు సత్యమంటే భయం. నిజమైన మార్క్సిజం— లెనినిజం ప్రపంచాన్నే ఆవరిస్తోంది. మిమ్ములను మింగ బోతున్నది." అని తెలిపారు.

ఇంతకేమాత్రం తీసిపోకుండా దాని ప్రతిధ్వని మార్చి 7న Peoples daily లో వచ్చింది. క్యూబాలో తాము వెనకడుగు వేశామని చైనావారు గేలిచేసినందుకు శ్రీ క్రుశ్చేవ్ సమాధానమని స్తూ హంకాంగ్, లోను, మెకావోలోను సామ్రాజ్యవాదుల స్థావరాలను ఎందుకు తొలగించలేదని ఎత్తి పొడిచారు. అమెరికా కమ్యూనిస్టు పార్టీ కూడా ఇదే విధంగా ఎత్తి పొడిచింది. చైనా దీనికి సమాధానమిస్తూ చైనా బలహీనంగా ఉన్నప్పుడు సామ్రాజ్యవాదులతో చేసుకున్న తొమ్మిది ఒడంబడికలు మోసాలనలు దిక్కులా చైనా భూభాగాలు చెదిపోయాయని చెప్పింది. ఈ తొమ్మిండుగురు సామ్రాజ్యవాదులలోను జారిస్టు రష్యా కూడా ఉన్నదని, మధ్య ఆసియాలో కొన్ని ప్రదేశాలు, వాడివోస్టాక్‌ను రష్యా కైవశం చేసుకున్నటని చైనా మూసిపెట్టి People daily పత్రిక ఇలా ప్రశ్నించింది—

"ఈ లక్ష్యమైన పిడివాదాలను గురించి ప్రశ్నిస్తూ ఏనుకటి ఒడంబడికలవల్ల జరిగిన అన్యాయాలను సరిచేయడానికి మీరు సిద్ధమా ? దానివల్ల వచ్చే ఫలితాలు మీకు తప్పవా ?" (వాసిక)

[జులై 8 భారతీయుడు]

పదవీ విరమణకు నెహ్రూ పరతు

ధోకాలేకుండా అభివృద్ధి సాగుతుందని తనకు ముందు నమ్మకం కల్గాలట

చండీగఢ్, జూలై 8: తాము ప్రధానిపదవిలో లేకపోయినా దేశంలో అభివృద్ధి క్రమము శీఘ్రగతిని సాగిపోగలదన్న నమ్మకం కలిగినవాడు తాము పదవినుంచి విరమిస్తారని శ్రీ నెహ్రూ నిన్న నిక్కడ అన్నారు

ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ తమ స్వంతవిషయం తీసుకువచ్చి శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు : నేను ఈ దేశానికి ప్రధానమంత్రివన్న సంగతి మీకందరికీ తెలిసిందే. అది చాలా ఉన్నతపదవి. చాలా సంతర్పరాలుగా నేను అపదవిలో ఉన్నాను. అపదవికి అంటిపెట్టుకొని వుండాలనే ఆశకు అభిప్రాయమైనా నిర్వచించాలని నాలో నే నే అప్పుడప్పుడు అనుకొంటూవుంటాను. ఇది నాస్వంత విషయం కాబట్టి దీనికి నేనే జవాబు చెప్పకోవటం అంత సులభంకాదు

ప్రధాన మంత్రిత్వం సుఖమయమైనది కాదు. అది కొంత సత్యమును ఇచ్చేమాట నిజమే. కాని ఎన్నో బాధలు, బాధ్యతలూ వుంటాయి. గొప్ప భారాలు అవి. చదువుకోవడం వుంటుంది. కేవలం వ్యక్తిగతమైన దృష్టిలో చెప్పాలంటే నేను అర్థశతాబ్దం పైచిలుకు కాలం పనిచేశాను. ఇకవిశ్రాంతి తీసుకోవడానికి కాలం నేను వుండనని నాకు తెలుసు. కాని దేశానికి నేను ఇంకా కొంత సేవచేయవలసివున్నదని నా వుద్దేశం. అందువల్ల ప్రజలకు నేను కలిగేటప్పుడు, స్వతంత్రంగా చూసుకొని ఆ సేవచేయకుండా పోవడం సక్రమం కాజాలదు.

ప్రధానమంత్రిత్వం పదిలిపెడితే ఇంకా ఎక్కువ పనిచేయవచ్చునని అప్పుడప్పుడు అనిపిస్తూ వుంటుంది. పదవినుంచి తప్పుకొన్నంత మాత్రాన నేను 'సన్యాసి'ని కాబోవటంలేదు క

715 కోట్ల రాబడికి వీలుగా ఎగుమతులు

వ్యాపారసంస్థ నిర్ణయం: 33 కోట్ల విలువకు పెరిగినందుకు హర్షం

న్యూఢిల్లీ, జూలై 7: ఈ ఏడాది రు 715 కోట్ల విలువకు ఎగుమతులు చేయాలన్న లక్ష్యాన్ని భారత వాణిజ్యసంస్థ (బోర్డు ఆఫ్ ట్రేడ్) ఆమోదించింది. రు 33.4 కోట్ల విలువకు ఎగుమతులను పెంచివంకుకు హర్షాన్ని వెల్లడించింది.

భారత వాణిజ్యమండలి అధ్యక్షుడు ఎస్. మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగిన సమావేశం నిన్న న్యూఢిల్లీలో కేంద్ర వాణిజ్యమంత్రి శ్రీ మహావీరాయ్ సేఠ్ అధ్యక్షతన జరిగింది. అమెరికా, ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా, ఇటలీ మొదలైన దేశాలతో మరిన్ని వాణిజ్య సంబంధాలను పెంచేందుకు గట్టిగా కృషి చేయవలసిన వాణిజ్యమండలి కోరింది. దేశీయ రైతులు, నేత్రవారిగాలు భారత ఎగుమతులను పెంచేందుకు వాణిజ్యమండలి అందించిన సహకారాన్ని ప్రశంసించింది. భారత వాణిజ్యమండలి ఎగుమతులను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరింది. దేశీయ రైతులు, నేత్రవారిగాలు భారత ఎగుమతులను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాణిజ్యమండలి కోరింది.

ప్రపంచ, భారతదేశాల మధ్య దీర్ఘకాలిక వాణిజ్య అభివృద్ధిపథంలో ఒప్పందం కుదుర్చుకుని నిలకడగా ప్రయత్నించాలని శ్రీ మహావీరాయ్ సేఠ్ ప్రకటించారు. కొందరుకంటే వాణిజ్య ప్రణాళికలో మన భారతీయులు ఆధికార ప్రతిపత్తిని ఇటీవల మనిలాలో జరిగిన కామన్‌వెల్త్ వాణిజ్యమండలి సమావేశం నిర్ణయించిన విధంగా ఎగుమతులను పెంచేందుకు ఒక పథకాన్ని కేంద్ర కార్మికశాఖ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

అర్హతగల ఉద్యోగులకు, కేంద్ర పరిపాలనలో కార్మికులకు ఉద్యోగప్రగతి పెంచేందుకు ఒక పథకాన్ని కేంద్ర కార్మికశాఖ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

కార్మికులకు పరిహారం

హెచ్చు సౌకర్యాలకు చట్టం సవరణ

న్యూఢిల్లీ, జూలై 7: కాలుష్యాలంశాని, తైనిన్సు కాలంశాని తీరిపోయినందువల్ల ఏదైనా పరిశ్రమను మూసివేయబడితే పనివారులకు పూర్తి పరిహారం మువ్వడానికి వీలుగా పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించబోతున్నట్లు తెలుస్తున్నది.

గత అక్టోబర్‌లో జరిగిన కార్మికస్థాయి సమావేశం 20వ ప్రమాణంలో పై విధమైన విధానం తెస్తున్నదని.

చట్టానికి మరికొన్ని సవరణలుకూడా తలపెట్టబడినవి.

కొన్ని సందర్భాలలో తీర్పుబట్టిస్థానికి కార్మికులకు ఉద్యోగప్రగతి పెంచేందుకు ఒక పథకమును కేంద్ర కార్మికశాఖ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

అర్హతగల కొన్నుకలిగి, కేంద్ర పరిపాలనలో కార్మికులకు కొంతకు పురోగతిని, తక్కువ ఉద్యోగులలోకి తీసుకోవడంకు పరిశ్రమకు సహాయం చేస్తుంది కనుక ఈ పథకం ఆమోదించబడుతుందని కూడా తెలుస్తున్నది.

కార్మికుల కొన్నుకలిగి, కేంద్ర పరిపాలనలో కార్మికులకు కొంతకు పురోగతిని, తక్కువ ఉద్యోగులలోకి తీసుకోవడంకు పరిశ్రమకు సహాయం చేస్తుంది కనుక ఈ పథకం ఆమోదించబడుతుందని కూడా తెలుస్తున్నది.

దేశం దురాక్రమణలో వుండగా ధరలు పెరగడం ప్రమాదం

అదుపులో వుంచవలసిందని ధాన్యవర్తకులకు రక్షణమంత్రి చవాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 7: రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఆహారధాన్యాల ధరలను స్థిరంగా వుంచుటకు, పంపిణీ న్యాయంగా జరుగుటకు సహకరించాలని దేశంలోని ఆహార ధాన్య వర్తకులను కోరారు.

ఆహారధాన్య వర్తకుల సంఘాల సమాఖ్య ఆధ్వర్యాన జరిగిన అఖిలభారత ఆహారధాన్య వర్తకుల ఆలుదన ముహాసభను ప్రారంభిస్తూ దేశం నేడు ఎదుర్కొన్న పోరాటంలో విజయం సాధించాలంటే పటిష్టమైన సైన్యము ఎంత అవసరమో, ఆర్థికస్థిరత్వముకూడా అంత అవసరమని శ్రీ చవాన్ అన్నారు.

"ఆహారధాన్యాలు కొరత అయ్యి ధరలు కొండ ఎగబడుతూవుంటే ప్రజలలో అసంతృప్తి ఏర్పడుతుంది. తత్ఫలితంగా రక్షణ కృషి మందగిస్తుంది" అని శ్రీ చవాన్ చెప్పారు.

శ్రీ హనుంతయ్యా అధ్యక్షతన జరిగిన సమావేశానికి దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ థామస్, మాజీ గవర్నరు శ్రీ ఎస్. వి. గాడ్గిల్‌కూడా ప్రారంభ సమావేశానికి వచ్చారు.

శ్రీ ఎ. వి. థామస్, ఇటీవల ధరలు అనవసరంగా ఎల్లా పెరిగిందీ ఆంకెల ద్వారా బుజువుచేశారు. దేశము దురాక్రమణను ఎదుర్కొంటున్న తరుణంలో పొద్దుపోని ధరలు పెరుగుటలోగల ప్రమాదాన్ని గుర్తించి అదుపులో వుంచవలసిందిగా వర్తకులను కోరారు. జాతీయ రక్షణకు చేసే సహాయంగా లు పడబ్బుమీదగాక ధరలను అదుపులో వుంచుటలో వ్యక్తము కాగలదని చెప్పారు.

శ్రీ గాడ్గిల్ మాట్లాడుతూ రెండు సంవత్సరాలపాటు అదనపు లాభము ఆశించకుండా బచ్చికగా వర్తకులు నిగ్రహం చూపాలని సరసమైన ధరలకు ఆహారధాన్యాల పంపిణీని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు.

రక్షణమంత్రి ధరలను స్థిరంగావుంచాలని కోరుతూనే, ప్రస్తుతపు పంపిణీవిధానముజరుపదముగాకపోతే ఆహారధాన్య పంపిణీవిధానమును మార్చవలసివుంటుందని ఒక సూచనను వెల్లడించారు.

"దేశంలో పుష్కలాన్ని ఎక్కువచేయడము; సరుకును నిల్వచేయడము ప్రభుత్వ ఆహార విధానంలోని ప్రధానాంశాలు. కొంతవరకు ఇది కైకొంటుటా, ఈవర్షం కురిపోదు. సర్వకాలం ప్రజలకు ఆహారధాన్యాలు సరసమైన ధరలకు అభించడము అవసరము. ఈ సందర్భమున మీ సహకారయోక్క సహకారము చాలా ఉపకరిస్తుంది. టోకుధరలకంటె చిల్లర ధరలతోనే జనసామాన్యమునకు సంబంధము వుంటుంది. ధరలను అదుపులో వుంచుటకు వినియోగదార్ల సహకార సంఘాలు ఒక మార్గమని నా అభిప్రాయం" అని శ్రీ చవాన్ అన్నారు.

మహాసభ సభ్యుల సడనడి నిజంధరలు రూపొందించగలదని శ్రీ చవాన్ ఆదేశించారు.

ఆహార ఉపమంత్రి ఇలా అన్నారు. "గత మూడు వారాలలో తృణ ధాన్యాలధరలు 3% పెరిగాయి ఇది నిరుడు ఇదేసమయంలోకన్న, అధికంగావుంది. బియ్యం ధర గడచిన ఆరునారాలో 8% పెరిగింది' ఈ సంవత్సరం జూన్ 29 వ ఆహారధరల సూచి 126 పాయింట్లు ఎక్కువగావుంది. పర్యవసాన అర్థికవ్యవస్థలో ధరలు పెరుగుట కొంత సహజమైనా ఈ సంవత్సరం పెరుగుదలకు సరిమైన సంజాయిషీ కనబడదు."

ప్రభుత్వసేకరణ విధానమును సమర్థించి ఇదే లేకపోతే ధరలు ఇంకా ఎక్కువగా పుంటవని శ్రీ థామస్ చెప్పారు.

శ్రీ పాషం ప్రేంజీ అధ్యక్షుడ వ్యాసములో ఆహార ధాన్యవర్తకులు సాధ్యమైనంతవరకు ప్రభుత్వముతో సహకరించి, రక్షణ కృషికి సహాయపడుతున్నట్లు చెప్పారు.

లాభం పరిమితి సగటుఖర్చుకాలకు 1½%, కాతాబేరాలకు 2%గ నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. ప్రతి రాష్ట్రంలో ధరలను అదుపులో వుంచి పంపిణీ సక్రమంగా జరిపించడానికిగాను మండలి విభజన్ను సంఘాలను, మండి సంఘాలను సమాఖ్యా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.

బియ్యం మండలాలను రద్దు చేయాలని కోరారు.

బ్రిటన్‌లో మందుల ధరలు పెరుగుదల

లండన్, జూలై 17: క్రిందటేడు బ్రిటన్‌లోని కొమ్ములు అంతకుముందు దుకాన్నా తిక్కున మందులు అమ్మినప్పటికీ మంగగా ధరలు మాత్రం 22,00,000 పౌన్లకుపైగా పెరిగాయి.

క్రిందటేడు మందుల ధరలు మొత్తం 8,52,00,000 పౌన్లు అమ్మిన మందులు మొత్తం 9,60,00,000 కు పైగా వున్నాయి. ఈ సంఖ్య అంతకుముందు ఏడాదిలో అమ్మడైన వాటికన్నా 84,00,000 తక్కువ.

ఈ వివరాలను బ్రిటిష్ ఆరోగ్యమంత్రిత్వశాఖ వార్షిక వివేదిక వెల్లడిచేసింది. (వాఫెన్)

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, జూలై 7: గుల్‌మర్గ్‌లోని ఉన్నత ప్రదేశ కాశ్మీర్ శీతల ప్రయోగశాలకు (ప్రారంభోత్సవం జరపటానికి ప్రధాని శ్రీ నెహ్రూ ఆగస్టు ఆఖరులోగాని సెప్టెంబరు మొదటివారంలో కాని మళ్ళీ కాశ్మీరును సందర్శించ వచ్చును.

ప్రముఖ భారత అణుశాస్త్రజ్ఞుడు, డా. భాభా వ్యక్తిగత ఈ ప్రయోగశాల కాశ్మీర్ శీతలాలకు సంబంధించిన మార్పులను పరిశీలించడానికి దీనిని ఏర్పాటు చేశారు.

ఆగస్టులో ప్రయోగశాల నిర్మాణం దాదాపు పూర్తికావస్తుంది. అప్పుడు విదేశీ శాస్త్రజ్ఞులతో సహా భారత శాస్త్రజ్ఞులు పరిశోధన సాగించటానికి ప్రయోగశాలను తెరుస్తారనుకుంటున్నారు.

ఈలోగా విదేశీ మారక ద్రవ్య చిక్కులవల్ల ఈ ప్రయోగశాలను ఖిలాన్ మర్గ్‌లోని అట్టడుగు ప్రయోగశాలలో తాటిమార్గంలో ఖరీదే ప్రతిపాదన ప్రస్తుతానికి విరమించారు. (ఐ. పి. ఏ.)

స్వర్ణకారులాభారం

పెంగుబూరు, జూలై 8: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప శ్రీమతి ఇందిరాగాంధీకు నిన్న ఉదయాన్నే వ్యక్తిగతంగా 10842 మూలాలు అందాయి. ఇందులో సమాధానాలు బంగారు పిచికారికి ఇవ్వబడ్డవి. ఈ ఇంటర్వ్యూల్లో ప్రజలు వివరాలకు యిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వీరం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

బేసిక్ విద్యాపథకం విఫలంకాలేదు

డా॥ జకీర్ హుస్సేన్ విమర్శ

బెంగుళూరు, జూలై 7: బేసిక్ విద్యాపథకం విఫలమైందనడం సరిగాదు. అందులు జరిపేందుకు సక్రమమైన ప్రణాళికా కార్యక్రమాన్ని రూపొందించుకోలేక పోయినందువల్ల ఈ పథకాన్ని రద్దుచేయవలసి వచ్చిందనడం అవివేకమే అవుతుంది. భారత ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ ఇక్కడ వెల్లడించారు.

బెంగుళూరు వనరపాలనమండలివారు ఇరిపిన పెద్ద సన్మానానికి సమాధానమిస్తూ ఉపరాష్ట్రపతి డా॥ జకీర్‌హుస్సేన్ ఇలా అన్నారు:

"బేసిక్ విద్యావిధానం విఫలమవడానికి అనేక కారణాలు ఉపాధ్యాయులు అర్హులుకాకపోవడం ఒక కారణంగా చెబుతున్నారు. ఉపాధ్యాయులు అర్హులుకావట్లయితే ఈ బేసిక్ పథకాలలో వాటిని ఎందుకు ప్రోత్సహించాలి. కొన్ని పిల్లల్ని క్రికెట్ బేసిక్‌విద్య—"పిలిలాట్స్" పై మమ్మల్ని విచారణకోసం వివేదికను రు 3480 ఖర్చుతో మాత్రమే మహాత్మాగాంధీ తయారుచేశారు. ఈ బేసిక్ విద్యా వివేదికను పరిశీలించి, దానిని ప్రభుత్వ విద్యా నిధులతో అంగీకరించినట్లు మాత్రమే ప్రభుత్వానికి కొన్ని లక్షలు అర్పు అయింది. అయినా దాదాపు 25 ఏళ్ల తరువాత బేసిక్ విద్య పథకం విఫలమైందని ప్రతిపక్షాలు కొన్నాయి వివాదకరాలు.

బేసిక్ విద్యా పథకాన్ని ప్రభుత్వం అంగీకరించకముందే ఉపాధ్యాయులు అర్హులుకాకపోవడం గురించి ఆలోచించి వుండవలసింది. ఈ పథకాన్ని అమలు జరపడానికి ముందే సక్రమమైన ప్రణాళికా కార్యక్రమాన్ని రూపొందించుకోవడం అవసరం. ఈ లోపాలను సరిదిద్దుకునేందుకు ఎంతో ఖర్చుగా చర్యలు తీసుకుంటే దేశానికి అంతా మంచిది."

రెండు జెట్ యుద్ధ విమానాల ఢీ

జపాన్‌లో దుర్ఘటన

టోక్యో, జూలై 8: జపాన్ వైమానిక స్వయంరక్షణ దళానికి చెందిన రెండు జెట్ యుద్ధ విమానాలు, ఉత్తరప్రదేశంలో ఢీకొనడం వలన ఇద్దరు పైలట్లు మరణించారు. ఇద్దరు పైలట్లు ఆకాశంలో గుర్తు తెలియని ఎగురుతూ ఉన్నారు. ఇద్దరూ తీవ్రగాయాలతో కూడిన రెండవది కొంతమేర్పడ్డ తరిమివేయబడింది.

ఒక విమాన తోడుదారు మరణించినట్లు ఇంకొకటి, తీవ్రంగా ఒక్కటి క్షేమంగా బయటపడినట్లు తెలిసింది.

భారత్-పాక్ వ్యాపార ఒప్పందం పొడిగింపు

ఆగస్టు 20 వరకు

కరాచీ, జూలై 6: భారత్ 20 వరకు మూసివేయాలంటూ పొడిగించిన భారత-పాక్ 5 వ్యాపార ఒప్పందాన్ని ఆగస్టు 20 వరకు పొడిగించాలని వ్యవధికి పొడిగించినట్లు తెలిసింది.

ఆరు పక్షాలు పరస్పరం ఒప్పుకున్నారు. అధ్యక్ష కొంతమందికి ఇరువైపులా పొడిగించారు.

కొత్త వస్తువులతో వ్యవధి పొడిగించుకోవడం ఇవ్వబడ్డ వివ్యాపారాలు చేయడానికి ఉపయోగపడతాయి. ఇవి వ్యాపారం పెంచుకోవడానికి ఉపయోగపడతాయి. ఈ పథకాలు ప్రభుత్వ ప్రమేయం వ్యాపారాన్ని పెంచుతాయి. (ఫ్రీ ప్రెస్)

శ్రీ నిట్టూరు శ్రీనివాస రావు పదవీ విరమణ

బెంగుళూరు, జూలై 7: మైసూరు రాష్ట్ర ఆర్థిక శాఖకు మంత్రి శ్రీ నిట్టూరు శ్రీనివాసరావు ఆగస్టు 26 వ తేదీన పదవీ విరమణచేస్తారు. పదిన్నర సంవత్సరాలు ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ప్రముఖ వ్యక్తి. (ఫ్రీ ప్రెస్)

రాజధాని వార్తలు

స్వర్ణకారులకు ఉద్యోగావకాశాలు

ప్రాంతీయ ఉద్యోగ శాఖాధికారి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 7: ఇటీవల, వెండి పనివారి సంఘాధ్యక్షుడు, శ్రీ ఎస్. రావు, శ్రీ ఎం. శంకరయ్య, శ్రీ ఎస్. రావు తదితర సభ్యులు జులై 5 వ తేదీన ప్రాంతీయ ఉద్యోగ శాఖాధికారి, శ్రీ షా ఆలిని కలుసుకుని వారికి నిరుద్యోగులైన స్వర్ణకారులకు ఉద్యోగాలు కల్పించవలసిన సత్వరావసరంగూర్చి విన్నవించారు.

ఉద్యోగశాఖ కృషి ఫలితంగా పనిచేస్తున్న లోని కొన్ని పారిశ్రామిక సంస్థల్లో కొంత మంది స్వర్ణకారులకు ఉద్యోగావకాశాలు కల్పించగల స్థితికి వచ్చారు. ఒకటి, రెండు రోజుల్లో ఆ స్వర్ణకారులకు తగు సమాచారాన్ని అందించగలమని శ్రీ షా ఆలి తెల్పినట్లు తెలుస్తున్నది. పనిచేస్తున్న స్వర్ణకారులకు సహకారంతో స్వర్ణకారులకు పనిగృహాలను నిర్మించే అవకాశాన్ని పరిశీలించటానికి కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు తెల్పారు.

కొంతమంది స్వర్ణకారులకు ఉద్యోగావకాశాలు కల్పించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని సంఘం ఒక సహకారసంస్థాన్ని ఏర్పాటు చేయవలసిందని అది వారంలేక పదిరోజుల్లో పనిచేయటం ప్రారంభిస్తుందని శ్రీ రావు ప్రకటించారు. స్వర్ణకారులకు అప్పుగా కుట్టుయంత్రాలను యివ్వటం, వ్యక్తిగత బుణాలివ్వటంవంటి పథకాలను కార్మిక మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షులుగా కల పునరావాస సంఘం భారతప్రభుత్వానికి పంపింది.

పరిశోధనా కార్యక్రమం: విద్యాపథక విలీనం

వేదాంతాచారిసూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7: విద్యాభివృద్ధికి అవసరమైన అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంచటానికి విద్యాపథకాన్ని పరిశోధనా కార్యక్రమంలో విలీనం చేయాలి విద్యాపరిశోధనాసంఘం డైరక్టరు, ప్రొ॥ కె. వేదాంతాచారి నిన్నవిద్యా వేత్తల సమావేశంలో వెల్లడిచేశారు.

సంఘం ఆధ్వర్యంలో నారాయణ గూడా వై. ఎం. సి. ఏ భవనంలో ఈ సమావేశం జరిగింది.

ప్రారంభంలో శ్రీ వి. రామచారి ఎం. ఎల్. సి ఇటీవలి నిజామాబాదు పరిశీలన శిబిరంలో జరుపబడిన తీర్మానాలను దృష్టిలో ఉంచుకుని 'తరగతి గదుల్లో పరిశోధనపై ప్రసంగించారు.

తర్వాత జరిగిన చర్చలో డా. వి. రుక్మారావు, శ్రీ ఎల్. ఎస్. నాయుడు, శ్రీ పి. ఎస్. సుబ్బారావు, శ్రీ ఎం. వేదాంతాచారి, శ్రీ కె. రామారావు ప్రభృతులు పాల్గొన్నారు.

నిరపరాధినని కోర్టుకు వైద్యుల విన్నపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 7: ఇంజెక్షన్ వాడటం వల్ల కలిగిన పరిణామాలకు సంబంధించి, శ్రీ కృష్ణమూర్తి అనే వ్యక్తి మరణానికి కారణమైన వారిపై కోర్టులో ఫిర్యాదు చేసిన వారు తమ వంతుగా కోర్టులో తమ వివరణ ఇచ్చుకుంటూ కంపెనీ నుండి శ్రీ కృష్ణమూర్తి 150 లు 150 లు 50 లు కొనుగోలుచేశారని ఆయుర్వేదవైద్యులు ఆరోపించారు.

ఇలా కొనుగోలు చేసిన తరువాత ఈ మందులు అలోపతి వైద్యులు శ్రీ రామచారావు, కొన్ని వారికి పంపిణీ చేసినట్లు తెల్పారు.

శ్రీ కృష్ణమూర్తి, ఇంజెక్షన్ వేసుకుని మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు పెట్టారు.

ఏప్రిల్ 24, 1963 న సంతాపతు తు శ్రీ కృష్ణమూర్తి ఇంటికివెళ్ళి ప్రమరింపబడిన వార్తను చూసి రు 400 లు యివ్వకపోతే ఇటువంటి వ్యాసాలను ప్రచురించటం ప్రారంభిస్తామని ఎదు పెడితేవారని ఛార్జిషీట్ తెల్పింది. సంతాపతు శ్రీ కృష్ణమూర్తి వద్దకు డి రు 150 లు స్వీకరించారని ఏప్రిల్ 30 వ తేదీన వారు తిరిగి శ్రీ కృష్ణమూర్తిని కలుసుకుని మిగతా రు. 250 లు దాటట్టానికి యత్నించారని కూడాతెల్పింది.

బాయిల్డర్ ఆపరేషను ఇంజనీరు పరీక్ష

ఫలితాల ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 7: 1963జూన్ 25, 26, 27 తేదీల్లో హైదరాబాదులో జరుపబడిన 'బాయిల్డర్ ఆపరేషను ఇంజనీర్ల పరీక్షలో ఉత్తీర్ణులైనవారు: శ్రీ రామచంద్రరావు, పేటేటి; శ్రీ ఎం. ఏ. శ్రీనివాస్, మైసూరు; శ్రీ ఎస్. కోటేశ్వరరావు, పశ్చిమ గోదావరి.

బ్రిటన్‌లో కార్ల ఉత్పత్తి, ఎగుమతులు వృద్ధి

లండన్, జూలై 7: మేనెలలో బ్రిటిష్ ఉత్పత్తిదార్ల కార్ల ఉత్పత్తి, ఎగుమతులు పెరిగినట్టు వ్యాపారమండలి వెల్లడిచేసింది.

మేలో కార్ల ఉత్పత్తిసంఖ్య 1,34,902 ఏప్రిల్‌లో ఆనంఖ్య 1,20,917.

క్రిందటేడు మే నెలలో 1,10,669 కార్లను ఉత్పత్తిచేశారు.

మేలో 56,000 కార్లను ఎగుమతిచేశారు. ఏప్రిల్‌లో 53,589 కార్లను ఎగుమతి చేశారు. క్రిందటేడు మేలో ఎగుమతిచేసిన కార్లు 45,935.

మేనెలలో బ్రిటిష్ వాణిజ్యకటాంతత్పత్తి ఎగుమతులుకూడా పెరిగాయి. (వాఫెన్)

విదేశీ బ్యాంకులపై చర్యలు

శ్రీ లంక ప్రభుత్వ యోచన

కొలంబో, జూలై 7: శ్రీ లంకలోని జాతీయేతర బ్యాంకులపై కొన్నిచర్యలు తీసుకోదలచినట్లు అధికారవర్గాలవారు సూచించారని శ్రీ లంక వాణిజ్యమండలివారు తెలియజేశారు.

సీలోంలోని బ్యాంక్ ఆఫ్ సిలన్, పీపుల్స్ బ్యాంకు తప్ప తక్కిన బ్యాంకులన్నీ విదేశీ బ్యాంకులు. వీటిలో 3 భారతీయ బ్యాంకులు. విదేశీబ్యాంకులు, పరిపాలన పొరుపులు కాత్త భాగాలు ప్రారంభించటాన్ని ప్రభుత్వం విశేషించివున్నది. కాని ఇప్పుడున్న భాగాలను కొనసాగించేందుకు అనుమతించింది.

విదేశీ బ్యాంకుల కార్యకలాపాలను పరిమితం చేస్తూ ఈ వరకేచేసిన శాసనంవల్ల పారిశ్రామిక విస్తరణకు, మారక వ్యాపారం ఏర్పాటుకు అవకాశాలు సన్నగిల్లినవనీ, దేశ పారిశ్రామికాభివృద్ధి విషయంలో బ్యాంకులు వాటిపాత్రను నిర్వహించాలంటే వాటి పై విధించబడిన ఆంక్షలు తొలగించబడాలనీ కోరుతూ సీలోన్ వాణిజ్యమండలివారు ఆర్థిక మంత్రికి ఒక విజ్ఞప్తిని పత్రాన్ని సమర్పించారు. పై ట్రస్టు బ్యాంకు ద్వారా ప్రభుత్వానికి బ్యాంకింగ్ విధానంపై అజ్మాయిషీ వుంటిగనుక విదేశీబ్యాంకులపై ఆంక్షలు తగనని అందులో పేర్కొనబడినది.

అయిదుగురు రష్యన్ల కాల్చివేత

అక్రమలాభాలు గడించిన ఫలితం

మాస్కో, జూలై 6: పౌంటెన్ పెన్నులు, గుండీలు, రేజర్లు, బూట్లు తయారుచేయటం ద్వారా అక్రమలాభాలు గడించిన ఒకముఠాకు వాయుక్యం వహించినందుకుగాను అయిదుగురు రష్యన్లు కాల్చివేయబడ్డారు.

నేడు యీ ఉపశిక్షను ప్రకటించిన 'సోవియట్ స్కయాలోనియే' అనే వార్తాపత్రిక రష్యన్ సుప్రీంకోర్టు, వీరికి మరణశిక్ష విధించినట్లు క్రిందటి ఫిబ్రవరిలో పేర్కొన్నది.

రాష్ట్రపతి ప్రసంగాలపట్ల కమ్యూనిస్టులవైఖరి అనుచితం

—స్వతంత్రపార్టీ విమర్శ

న్యూఢిల్లీ, జులై 6: పార్లమెంటులో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ చేసిన ప్రసంగాలను విమర్శించటంలో కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి దుష్ట అభిరుచులు, దుష్ప్రవర్తన తేటతెల్లమైనట్టు నేడు పార్లమెంటులోని స్వతంత్ర పార్టీ వ్యాఖ్యానించింది.

గత బడ్జెటు సమావేశంలో రాష్ట్రపతి పార్లమెంటులో ప్రసంగాన్ని చదువుతున్నప్పుడు సోషలిస్టు సభ్యులు నిష్క్రమించగా రాష్ట్రపతి ప్రకటనలు, నడత ప్రభుత్వ విధానాలు, విదేశాలకు ప్రతిబింబాలు మాత్రమేనని ఏ పరిస్థితులలోకూడా వారి నందుకు వ్యక్తిగతంగా విమర్శించటం తగదని కమ్యూనిస్టు లీడరులు అన్నారని తెల్పుతూ అప్పుడు అ కమ్యూనిస్టుపార్టీయే రాష్ట్రపతి, కెనెడీల సంయుక్త ప్రకటనలోని కొన్నిభాగాలను పతిలేకిస్తూ ఎందుకు తనమాటనుతప్పి నడచిందని ప్రకటన సమర్థించింది.

ఇదివరకే స్వతంత్రపార్టీ కార్యాలయం ఈ ప్రకటన చేసింది.

కెనెడీ-మాక్మిలన్ ప్రకటన

పాక్ అధికారులతో రాయబారుల చర్చలు

కరాచీ, జులై 6: భారతదేశానికి ఇంకా ఎక్కువ ఆయుధసహాయాన్ని చేయగోరుతూ కెనెడీ-మాక్మిలన్ జూన్ 30 వ తేదీన జారీచేసిన సమష్టి ప్రకటనపై నిన్న కరాచీలోని అమెరికా, బ్రిటన్ రాయబారులు రాయబారులు వేర్వేరుగా విదేశాంగ కార్యాలయానికి వెళ్లి అచట చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

అమెరికా రాయబారి, శ్రీ వాల్టర్‌మెక్కానాటీ లాలు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ డైరక్టరు జనరల్. శ్రీ ఎం. షఫ్‌క్వత్‌ను కలుసుకున్నారు. తర్వాత బ్రిటిష్ రాయబారి సర్ మెరిన్‌జేవ్స్ వారిని కలుసుకున్నారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

మైసూరులో అపార అవకాశాలు : రాష్ట్రమంత్రి ప్రకటన

పాంజిమ్, జులై 7: మైసూరులో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటానికి విస్తారమైన సాధనసంపత్తి ఉన్నదని వాటిని సరిగా వినియోగిస్తే మైసూరు రాష్ట్రం యావత్ దక్షిణ భారత్‌కు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలదని మైసూరు ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ ఆర్. ఎం. పాటిల్ వేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడిచేశారు.

రాజకీయ సరిహద్దు లేవీలేకుండా గోవా అభివృద్ధికి మైసూరురాష్ట్రం సర్వవిధాల సాయంచేస్తుందని వారు హామీ ఇచ్చారు.

శ్రీ పాటిల్ గోవాలో ఒకరోజు పర్యటించటానికివచ్చారు వారివెంట మైసూరు విద్యుత్సంఘ సభ్యుడు, శ్రీ టి.ఎ. సాయ్‌కూడా వచ్చారు.

మైసూరు రాష్ట్ర మత్స్య సలహా మండలిలో కూడా శ్రీ సాయ్‌కు సభ్యత్వం ఉన్నది గోవాలో చేపలు తక్కువగా ఉన్నందున గోవా కోరితే మైసూరు రాష్ట్రం గోవాకు చేపలు సరఫరా చేయగలదని శ్రీ సాయ్ తెల్పారు. ఇటీవల సంవత్సరాలలో పశ్చిమ తీరం వెంబడిని కలప్రాంతమంతటా చేపలు లభ్యం కావటంలేదని లోతు సముద్రంలో చేపలపట్ట ఇందుకు పరిహారోపాయం కాగలదని వారు తెల్పారు.

ఇదివరకే 22 మైళ్లదూరంలో ఉన్న మడ్గావోకు ఈ విధాని ఆధారంగా మైసూరు 500 కి. వా. విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తుందని శ్రీ పాటిల్ వెల్లడి చేశారు.





ఎమెనలో బ్రిటిష్ సైనికులు: గుండెపోటు మూలంగా ఎమెన్ అధికారులచే విడుదల చేయబడిన ఈ యిద్దరు బ్రిటిష్ సైనికులు ఏడెన్‌లోని రాయల్ విమానదళాల ఆస్పత్రిలో కోలుకొని ఉల్లాసంగా రోజ్పోక అడుకుంటునారు. —యు. పి. ఐ |

37 డీసెల్ రైలింజన్లు

కెనడా సప్లయి చేయగలదని ఆశాభావం

మధుర, జూలై 17: ఈనిడాది మిగిసేలోగ కెనడా ఋణంక్రింద భారత రైల్వేలకు 37 డీసెల్ రైలింజన్లు లభించగలవని ఆశిస్తున్నామని నవోయి రైల్వే మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి నేడిక్కడ పత్రికా విలేకరులకు వెల్లడిచేశారు.

అమెరికానుండి భారత్‌కు సరఫరా అవుతున్న 147 డీసెల్ రైలింజన్లకు ఇవి అదనం అమెరికాను డిమాండ్ కొన్న డీసెల్ రైలింజన్లను నీపా ప్రాంతంలో వాడుక చేస్తున్నట్లు వారు తెల్పారు.

ముఖ్యమైన లెవల్ క్రాసింగులపై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేటాయించిన మొత్తాలను విని యోగపరచవలసిందిగా రైల్వేమంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరిందని వారు తెల్పారు.

సింహళ పౌరతత్వ శాసనమధ్య కొన్ని ప్రయాణ నిబంధనలను ప్రవేశపెట్టటంతో భారతరైల్వేలు తలైమన్నార్, ధనుష్కోటి మధ్య నడుపుతున్న నౌకా సర్వీసులకు ఏటా సుమారు రు 6 లక్షలనష్టం వస్తున్నదని వారు చెప్పారు.

ఉన్నత విద్యావ్యాప్తి

నెహ్రూ హర్షం: విద్యా ప్రమాణాలు దిగజారకుండా జాగ్రత్తపడాలని హెచ్చరిక

నాసిక్, జూలై 7:

దేశంలో ఉన్నత విద్యావ్యాప్తి క్షిప్రగతిని జరుగుతుండటము హర్షదాయకమైన సూచనే. కాని ఈ శీఘ్రవ్యాప్తి విద్యా ప్రమాణాలు దిగజారి పోవడానికి దారితీయకుండా చూచేందుకు జాగ్రత్తపడాలి అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

అక్కడ వైద్యవిద్యాసంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రధాని నెహ్రూ ఇంకా యిలా అన్నారు.

"పాఠశాలలు, తదితర ఉన్నత విద్యాసంస్థలు శీఘ్రగతిని ఎక్కువయి పోతుండటం నాకు బాగా సంతోషంగా వుంది. కాని ఈ అభివృద్ధి మన విద్యాప్రమాణాన్ని దిగజారుస్తుందేమోనని ఒక్కొక్కప్పుడు నాకు విచారం మేస్తుంది. అదే గనుక సంభవిస్తే మన కృషంతా వ్యర్థమవుతూ బలహీనమవుతాయి. దేశంలోని వివిధ ప్రాంతాలలోని వైద్యవిద్యాసంస్థలు పరస్పరం సంబంధాలను పెట్టుకొని, అన్ని శాఖలమధ్య పరస్పరం తెలియచేసుకుంటూ వుంటే మంచిది అందువల్ల వైద్యవిద్య లక్ష్యానికి దోహదం చేసినట్లవుతుంది. వైద్య విద్యాసంస్థల అధికారులు గ్రామీణుని సదా మనసులో వుంచుకోవాలి. గ్రామీణులకు ప్రాథమిక ఆరోగ్యసేవ లభ్యమయ్యేటట్లు చూడకపోతే పెద్దపెద్ద ఈ విద్యాసంస్థల లక్ష్యమే నెరవేరదు."

ప్రధానినెహ్రూ ఇక్కడకు రాగానే నేటి ఉత్సవం వారికి పట్టణపౌరులు ఘనస్వాగతమిచ్చారు. విమానాశ్రయంలో పంజాబ్ గవర్నర్ శ్రీ పట్టంతాను పిళ్లై, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సి. సి. మాటీ అధ్యక్షుడు శ్రీ ధర్మార్ సేన్, అధికార అధికారులు స్వాగతం చెప్పారు. విమానాశ్రయం నుండి నాసిక్ వరకు 8 మైళ్ల పొడవున రోడ్డుపై పూలు చల్లి జన సమూహము మధ్యలో రాగానే హర్షధ్వానాలు చేశారు. అక్కడ పెద్ద గౌరవాభి వందనం స్వీకరించాక శ్రీ నెహ్రూ "పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్"కు పునాది దానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం రీసర్చ్ డిగ్రీలు

వాల్తేరు, జూలై 7: శ్రీ సిహెచ్. రామమంతరావు (బి. ఎస్ సి. అగ్రికల్చర్)కు వ్యవసాయంలో ప్రథమశ్రేణి ఎం. ఎస్. సి. డిగ్రీనీ, శ్రీ ఎ. ఆర్. సుబ్రహ్మణ్యం (ఎం. ఎస్. సి.)కి జియోఫిజిక్స్‌లో పి. హెచ్. డి. డిగ్రీ ఆంధ్రా విశ్వవిద్యాలయం నిండెకేట్ తీర్మానించింది.

ప్రపంచ వాయిద్య పరికరాల గ్యాలరీ

అంతర్జాతీయ సంగీత విద్యా సభలో భారత్ సూచన

మద్రాసు, జూలై 7: ప్రపంచ సంగీత వాయిద్యాల గ్యాలరీని కన్నిదేశాలు ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని టోక్యోలో జరుగుతున్న నాలుగవ అంతర్జాతీయ సంగీత విద్యాసభలో భారత ప్రతినిధి వొక్క చెప్పనున్నారు.

వారు ప్రఖ్యాత సంగీత శాస్త్రజ్ఞుడు, శ్రీ పి. సాంబమూర్తి. విశ్వవిద్యాలయాల్లో సంబంధిత విద్యానంతర చదువుల్లో ప్రపంచ సంగీతాన్ని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని సూచించే తీర్మానాన్ని కూడా వారు సమావేశంలో లేవదీయనున్నారు.

ఈ సభను యునెస్కో ఏర్పాటుచేసింది. సభ 9 రోజులు జరుగుతుంది. ఒకరోజు సమావేశానికి శ్రీ సాంబమూర్తి అధ్యక్షత వహిస్తారు. జపాన్‌లో వారు జపాన్ ప్రభుత్వ ఆతిథ్యాన్ని ఉంటారు. కేంద్ర శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారమంత్రిత్వశాఖ ఈ సభకు వారిని భారతప్రతినిధిగా ఎన్నికచేసింది.

(నాఫెన్)

సరిహద్దు విద్యార్థులు

ఢిల్లీలో ప్రత్యేకసంస్థ: త్వరలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 7: సరిహద్దు ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి త్వరలో న్యూఢిల్లీలో ఒక సంస్థను నెలకొల్పనున్నట్లు తెలుస్తున్నది.

సరిహద్దుప్రాంతాల ఉన్నత విద్యాభ్యాస వ్యవహారాలసంఘం జూలై 8 నుండి మూడు రోజులపాటు శ్రీనగర్‌లో సమావేశమైనప్పుడు ఈ సంస్థకు సంబంధించిన వివరాల రచనను పూర్తిచేస్తుందనుకుంటున్నారు. లడక్ వ్యవహారాలమంత్రి శ్రీ కుషాక్ బకుల సభకు అధ్యక్షత వహిస్తారు.

సంఘం సరిహద్దు ప్రాంతాలవారికి మరికొన్ని విద్యాసౌకర్యాలను కల్పించటానికి లడక్, నీఫా, తదితర సరిహద్దుప్రాంతాలలో మరికొన్ని పాఠశాలలను నెలకొల్పటానికి తీసుకోవలసిన చర్యలనుగూర్చి చర్చిస్తుంది.

సమావేశానికి విశ్వవిద్యాలయ విద్యాశాఖ సంయుక్తాధ్యక్షుడు, డా. డి. ఎస్. కొఠారి, గాంగ్‌టాక్ సబ్‌జాల్‌సంస్థ డైరెక్టరు, శ్రీ ఎన్. సి. సిన్హా హాజరవుతారని అనుకుంటున్నారు.

ఇటీవల ప్రధాని కాశ్మీరును సందర్శించినప్పుడు తాము సరిహద్దుప్రాంతాలలో విద్యా సౌకర్యాలను కల్పించే సమస్య, విద్యార్థులకు ఆర్థికసహాయాన్ని కల్పించే సమస్యలనుగూర్చి చర్చించామని శ్రీ బకుల ఐ. పి. ఏ. విలేఖరికి వెల్లడిచేశారు.

న్యూఢిల్లీలో సరిహద్దుప్రాంత విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాససంస్థను నెలకొల్పటంలో చేతనైనా సాయమందిస్తామని శ్రీ నెహ్రూ హామీనిచ్చారని వారు తెల్పారు. సరిహద్దు ప్రాంతాలలో విద్యా సౌకర్యాలకూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహిస్తుందని వారు చెప్పారు. (ఐ. పి. ఏ.)

కర్నూలు పాఠశాలల్లో వసతుల లోపం

మునిసిపల్ ఉపాధ్యాయుల వివరణ

కర్నూలు, జూలై 4: "కర్నూలు పట్టణంలోని పాఠశాలలను అభివృద్ధిచేసుడము మా బాధ్యత అయితే విద్యార్థులను విజ్ఞానవంతులుగా తయారుచేయడము ఉపాధ్యాయుల బాధ్యత" అని స్థానిక మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయులు తమను సన్మానించిన సందర్భంలో పురపాలకసంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య తెల్పారు.

ఈ సందర్భంలోనే పదవీ విరమణ చేస్తున్న కమిషనర్ శ్రీ డి. రామచంద్రారెడ్డి ఈసమావేశంలోనే సన్మానించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి, వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో హెడ్మాస్టరు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు గుప్తా స్వాగతము తెల్పుతూ దాదాపు 200 మంది లోయర్ తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కూచలేవి కుర్చీలు బెంచీలు లేవని తెల్పారు.

దానికి శ్రీ పాలాది రామయ్య సమాధానమిస్తూ కర్నూలు మున్సిపల్ హైస్కూలు గత వందనం వత్సరాలుగా చాల పేరుపొందినదని, ఈ హైస్కూలులో చదువుకొన్న విద్యార్థులంతా పెద్దపెద్ద పదవులలో వున్నారని తనకూడా ఈ హైస్కూలు అభివృద్ధి తోడ్పడగలదని వ్యక్తపరిచినారు.

తరువాత శ్రీ డి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కర్నూలు మున్సిపల్ హైస్కూలు ఉపాధ్యాయులు తనకిచ్చిన సన్మానానికి సముచిత రీతిని సమాధానమిచ్చారు.

శ్రీ సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

దక్షిణభారత హిందీప్రచారసభ రజతోత్సవ మహోత్సవములకు కర్నూలు పట్టణ హిందీ ప్రేమీ మండలి లక్ష్యపు హెచ్చుదాబాటుకు క్రింది ప్రతినిధులు వెళ్లుచున్నట్లు మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. శివశర్మ; ప్రకటించారు, మండలి అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య శ్రీ ఎం. పి. సుధాకర్ కె. పుల్లన్న; జి. సత్యనారాయణ; ఆర్. వి. కృష్ణారెడ్డి; కుమారి జి సరస్వతీదేవి; కుమారి ఎల్. సరస్వతీదేవి; కె. తిప్పన్న; అంకన్న.

బ్రిటన్‌లో ఆస్పత్రి భవనాల నిర్మాణం

3,08,00,000 పౌన్ల ఖర్చు

లండన్, జూలై 7: 1961-62 ఆర్థిక సంవత్సరంలో ఆస్పత్రిభవనాల నిర్మాణానికి బ్రిటన్ వెచ్చించిన సొమ్ము 3,08,00,000 పౌన్లు అని ఆరోగ్య మంత్రిత్వశాఖ వార్షికనివేదిక వెల్లడిచేసింది.

1960-61 లో వెచ్చించిన సొమ్ము సుమారు 2,37,00,000 పౌన్లు. 1962-63 లో 3,55,00,000 పౌన్లు ఖర్చు కాగలదని అంచనా.

1961-62 లో తలా లక్షపౌన్లకు మించిన ఖర్చుతో మొత్తం 69,00,000 పౌన్ల వ్యయంతో 35 ఆరోగ్యకాలనివి పూర్తిచేశారు.

ఈ వ్యవధిలో పూర్తిచేసిన పథకాలన్నిటికోసం ఖర్చుపెట్టినసొమ్ము 2,88,000,00 ఇందులో 3241 మంచాల ఏర్పాటు. 39 పౌన్లు బైటిరోగుల విభాగాల ఏర్పాటు కూడా ఉన్నాయి.

ఈ వ్యవధిలోనే 56 పెద్ద పథకాలపై పని ప్రారంభించారు.

ప్రస్తుతం సాగుతున్న పథకాలకయ్యే ఖర్చు 8,7,8,00,00 పౌన్లు అని అంచనా.

(నాఫెన్)

రష్యాకు పాశ్చాత్య దేశాల నిరసన

తూర్పుజర్మనీ అమలుజరిపిన రక్షణ నిబంధనలపై చర్య

వాషింగ్టన్, జూలై 5: జూన్ 21 న తూర్పుజర్మనీ, తూర్పు బెర్లిన్ నైపున కొత్తగా అమలుజరిపిన రక్షణ నిబంధనను పురస్కరించుకొని, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు నేడు నిరసన తెలియజేశారు.

ఈ మూడు పాశ్చాత్యదేశాల రాయబారులు ఒకటిగా ఉండుట సోవియట్ విదేశాంగశాఖకు యిదేరీతిలోనే నిరసనపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

అధ్యక్షుడు కెనడీ, బెర్లిన్‌ను దర్శించే ముందు, తూర్పుజర్మనీ యీ చర్యలు తీసుకున్నది.

ఈ నిబంధనలు జర్మన్ ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నట్లు పాశ్చాత్యదేశాల లేఖలు తెలియజేస్తాయి.

ఈ నిబంధనల ఫలితంగా బెర్లిన్‌లో గానీ యితరత్రాగానీ, చిలరేగగల పరిణామాలకు సోవియట్ ప్రభుత్వమే బాధ్యతవహించవలసి ఉంటుందని పాశ్చాత్య రాజ్యాలవారు హెచ్చరించారు.

మీ శిరోజములకు క్రొత్త శోభ

స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ ఆయిల్

శిరోజములను మృదువుగాను, సొగసుగాను వుంచుతుంది



శిరోజములను పెరపెరికిపట్టుగా దువ్వినదువ్వెనతో పట్టుకోండి. ఏదయితేరైనా కురిసేటప్పుడు వుంచి శిరోజములను పైకి పసరరీపి కురిసైనుకు పలిపెట్టి ఉట్టగాతుట్టనెరక కుండా పేన్ల గుర్తువలెను. మిగతా శిరోజములను పలిపెట్టి ఉట్టి చుట్టూ కురిసైనుకు తట్టి ఎండగన ఉట్టి క్రిందకు తోలవలెను.

స్వస్తిక్ హెయిర్ స్టైలింగ్ 'కల్పన'

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press: 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42709